# జనవాహిని




సెన్సార్ కంప్లీట్ చేసుకున్న సల్మాన్‌ఖాన్
**టైగర్ 3**
8లో

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -38 - శనివారం 4-10-2023 పేజీలు -4. వెల రూ.2/-



3లో

**ఇజ్రా యెల్‌పై దాడి ఉగ్రవాద చర్యే - ఎస్. జైశంకర్**

అణగారిని వర్గాలకు
**అన్నిరకాల మేళ్లు**

బస్సుయాత్రలో అదే విషయం చెబుతున్నాం సామాజిక న్యాయభేరి బస్సుయాత్ర పై విజయసాయిరెడ్డి



2లో

## జగన్‌ను వేదించిన పార్టీతో
# షర్మిల జతకట్టారు

**వైఎస్సీర్‌సిపి నిర్ణయంపై సజ్జల వ్యాఖ్యలు**



అమరావతి,నవంబర్3
**జనవాహిని**
కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిలారెడ్డి మద్దతివ్వ డంతో ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు తాడేపల్లిలోని తన కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'జగన్మోహన్‌రెడ్డిని ఏ పార్టీ వేధించి అక్రమ కేసులు పెట్టారో ఆ పార్టీతో షర్మిల కలిశారు. షర్మిల ఓ పార్టీకి అధ్యక్ష రాలు.. ఆమె నిర్ణయాలు ఆవిడ ఇష్టం. మాకు ఈ రాష్ట్రానికి చెందిన విషయాలే ముఖ్యం. కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ కుటుంబాన్ని వేధిం చింది.. ఇబ్బందులు పెట్టిందని అందరికీ తెలుసు. జగన్‌పై అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పెట్టింది. చంద్రబాబుపై ఎందుకు తక్కువ కేస్‌లు పెట్టారని అడగాలి. ఇసుకలో ఉచితంగా మార్కెట్‌లో లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ మీద మాత్రమే దొరికిందా చెప్పాలి. ఉచితంగా అంటే క్రేన్ లు , బోట్లతో ఎవరు తోడారు. ఎన్‌జీటీ ఎందుక్కు ÷న్ విధించింది. మద్యంలో కూడా ప్రివిలేజ్ కేస్ వేసి తర్వాత దాన్ని తీసేస్తారు. ఈ వ్యవహారంలో ఆధారాలు ఉన్నాయి కాబట్టి కేస్ పెట్టారు. ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి కేవలం చంద్రబాబు ఫ్యామిలీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె కూడా వారం పది రోజుల నుంచే ఇలా మాట్లాడుతున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

## ఆదాయం పెరిగేకొద్దీ
# సంక్షేమాలు అమలు

- వ్యయసాయరగం గతిని మార్చాం
- దళితబందుతోనే ఎస్సీల్లో మార్పు
- అంకాపూర్ అంటే నాకు ప్రాణం
- అభివృద్దిక పాటుపడుతున్న జీవన్ రెడ్డి
- ఆర్మూర్ సభలో సిఎం కెసిఆర్ వెల్లడి



ఆర్మూర్,నవంబర్3**జనవాహిని**
ఆదాయం పెరిగే కొత్తీ సంక్షేమ కార్యక్రమాలు చెంచుతున్నామని ఆర్మూరులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కెసిఆర్ అన్నారు. 10 హామీలిచ్చి, 100 హామీలు నెరవేర్చామని అన్నారు. దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న ఎస్సీలు బాగు పడాలనే ఉద్దేశంతోనే దళిత బంధు పథకం తెచ్చామని, ప్రతీ దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చి ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఆర్మూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందుకే నమ్ముకున్న ప్రజల కోసం పనులు చేయిస్తడు. అందుకే మీ అభిమానం ఇవాళ కనబడుతుంది అని కేసీఆర్ పేర్కొన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇది ఆర్మూరు జనమా.. ప్రభంజనమా.. అని కేసీఆర్ పేర్కొన్నారు. ఆర్మూర్‌లో ఒక విషయం అయితే తేలిపోయింది. ఈ సభ సముద్రాన్ని చూసిన తర్వాత జీనవ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచిపోతారని స్పష్టంగా తేలిపోయింది. జీవన్ రెడ్డి ప్రత్యేకత ఏంటంటే.. తెలంగాణ ఉద్యమంలో ఉండి.. ఎర్ర జొన్న రైతులకు కోసం ఆరమణ దీక్ష చేశారు. ఫైరింగ్ జరిగింది. అప్పట్నుంచి నాకు సన్నిహితుడై కుటుంబంలో ఓ సభ్యుడిగలా ఉండి, పార్టీని ముందుకు తీసుకుపోతున్నారు
జీవన్ రెడ్డి. మీ కోసమే పని చేసే వ్యక్తి.. భారీ మెజార్టీతో గెలిపించాలి. కొందరు ఇప్పుడొచ్చి ఆపదమొక్కులు మొక్కుతారు. అవన్నీ నమ్మకండి. ప్రజల కోసం పని చేసే వ్యక్తి.. తన నియోజకవర్గం కోసం పాటు పడే వ్యక్తి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి అని కోరుతూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. నాకు అంకాపూర్ అంటే ప్రాణంతో సమానం.. బహుషా ఈ ప్రపంచంలో అంకాపూర్ గురించి నేను చేసినంత ప్రచారం ఎవరూ చేయలేదు అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

## దళితబంధు పేరుతో
# ఓట్లకు గాలం

- ఎంతమంది దళితులకు ఇచ్చారో చెప్పండి
- ఓట్లకోసం ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్
- అణగారిన వర్గాలకు ఎల్లవేళలా కాంగ్రెస్ అండ
- షర్మిల కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం శుభపరిణామం
- మీడియా సమావేశంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



మిగతా 2లో

హైదరాబాద్,నవంబర్3 **జనవాహిని**
కాంగ్రెస్‌కు మద్దతివ్వాలంటూ వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. వైఎస్ఆర్ బిడ్డగా కాంగ్రెస్‌తో షర్మిల కలిసి రావడం శుభపరిణామమని చెప్పారు. మరోవైపు హుజూరాబాద్‌లో ఓట్ల కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారని భట్టి ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దళితబంధుకు బడ్జెట్‌లో రూ.17వేల కోట్లు కేటాయించిన బిఆర్ఎస్ ప్రభుత్వం.. ఈ ఏడాది ఎంతమందికి ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు మూడెకరాల భూమి ఇస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రజలకు కేసీఆర్ ఓ కలల ప్రపంచాన్ని చూపించారన్న ఆయన.. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను కూడా అమలు చేయట్లేదని విమర్శించారు. రాజ్యాధికారం కోసం కేసీఆర్ ఎన్ని లక్షల మంది జీవితాలతో ఆడుకుంటారని భట్టి విక్రమార్క మండిపడ్డారు.





## 24 గంటల కరెంటు ఇస్తున్న
# ఏకైక రాష్ట్రం తెలంగాణ

- వ్యవసాయాన్ని పండగ చేసి చూపాం
- రైతులకు రుణబాధ లేకుండా రైతుబంధు అమలు
- రైతులకు గుదిబండగా ఉన్న అన్నిరకాల శిస్తులు రద్దు చేసాం
- ధరణిని వద్దంటున్న వారిని బంగాళాఖాతంలో కలపాలి
- ఎన్నికలయ్యాక రుణమాఫీని పూర్తిగా అమలు చేస్తాం
- బీడీకార్మికుల వ్యథ చూసే పెన్షన్లు ఇస్తున్నాం
- కోరుట్ల సభలో సిఎం కెసిఆర్ వెల్లడి

మిగతా 2లో





జగిత్యాల,నవంబర్3

రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో శరవేగంగా దూసుకుపోతున్నారు. రోజుకు రెండు, మూడు సభలతో బీఆర్ఎస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల తీరును, విమర్శలలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ఏకిపారేసారు. తాజాగా శుక్రవారం సాయంత్రం సీఎం కేసీఆర్ కోరుట్ల ప్రజాఆశీర్వాద సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన.. 'దేశంలో పరిశ్రమలు, వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఇప్పుడు రైతులను కరెంటు బిల్లుల గురించి ఒత్తిడి చేసే అధికారులు లేరు. రైతుల నుంచి పన్నులు వసూలు చేసే వ్యవస్థ లేదు. మరి దీనికంతటికి కారణం ఎవరని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కారణం. బీఆర్ఎస్ ప్రభుత్వం

# వైఎస్ షర్మిల ట్విస్ట్

- - కాంగ్రెస్‌కు బేషనతు మద్దతు ఇవ్వనున్నట్లు వెల్లడి
- ఈ ఎన్నికల్లో పోటీకి దిగరాదని పార్టీ నిర్ణయం
- విపక్ష ఓట్లు చీలరాదనే మద్దతు ప్రకటన
- స్వాగతించిన కాంగ్రెస్ పార్టీ

- మిగతా 2లో పేజిలో

హైదరాబాద్,నవంబర్3**జనవాహిని**
ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపులు చోటుచేసుకుం టున్నాయి. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. పార్టీలన్నీ ఇప్పటికే ప్రచారంలో వేగం పెంచాయి. అలాగే అభ్యర్థులను కూడా దాదాపు పార్టీలన్నీ ప్రకటించాయి. ఎన్నికల పోలింగ్‌కు కొద్ది రోజులు మాత్రమే సమయం ఉండటంతో పొత్తులపై కూడా క్లారిటీ వస్తుంది. కాంగ్రెస్‌తో సీపీఎం, సీపీఐ పొత్తు ఖరారు అవుతుందని అందరూ భావించగా.. సీట్ల సర్దుబాటు కొలిక్కి రాకపోవడంతో

# 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

(మొదటి పేజి (తరువాయి)

కారణం అని చెప్పారు. 'వ్యవసాయాన్ని స్థిరీకరణ చేయాలె, పల్లెలు బాగుండాలె, పల్లెల్లోకి సంపద రావాలె, రైతు మంచిగుంటే గ్రామాలుబాగుంటయని ఆలోచించి మేం ఒక పాలసీని పెట్టుకున్నం. అందుకే రైతులకు గుదిబండగా మారిన అన్ని రకాల శిస్తులను రద్దు చేసినట్లు వెల్లడించారు.. గత ప్రభుత్వాలు నీటి తీరువా వసూలు చేసేవి. కరెంటుపైన పన్నులు వేసేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నీళ్లకు ట్యాక్సులు లేవు. కరెంటుకు ట్యాక్సులు లేవు. పైగా రైతుబంధు ఇస్తున్నం. రైతు బీమా ఇస్తున్నం. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తున్నది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో రైతుబంధు పడుతున్నది. దాంతో రైతుల అప్పులు తీరుతున్నయ్. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే అవసరం తప్పిందిని సీఎం కెసిఆర్ తెలిపారు. రాష్ట్రంలో రెండుసార్లు రైతు రుణాలు మాఫీ చేసినం. ఈసారి కూడా లక్ష రూపాయల వరకు రైతు రుణాలు మాఫీ అయినయ్. లక్షకు పైన ఉన్న రుణాలు కూడా మాఫీ చేసేలోగా ఎలక్షన్ కోడ్ వచ్చి మాఫీ ఆగిపోయింది. ఎన్నికల తర్వాత లక్షకు పైన ఉన్న రుణాలను కూడా మాఫీ చేస్తం. అదేవిధంగా రైతుల భూముల్లో అక్రమాలకు తావు లేకుండా ధరణిని తెచ్చినం. ధరణి వల్లనే రైతుబంధు వస్తున్నది.



రైతు బీమా వస్తున్నది. ధరణి తీసేస్తే రైతుబంధు ఇవ్వడం సాధ్యం కాదు. రైతు బీమా ఇవ్వడం కుదరదు. రాహుల్‌గాంధీ సహా కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తం అంటున్నరు. ధరణిని కాదు, కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో వేయాలని సీఎం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం ఇస్తం. కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దు. నమ్మి మోసపోవద్దు. సంజయ్ మంచి వైద్యుడు. ఆయన తలుచుకుంటే వృత్తి ద్వారా కోట్లు సంపాదించుకోవచ్చు. కానీ నేను నా గడ్డకు సేవ చేసుకుంటా అనే సంకల్పంతో పోటీకి సిద్ధమైండు. నేను నిరాహార దీక్ష చేసిన సమయంలో డాక్టర్ సంజయ్ నన్ను దగ్గరుండి చూసుకున్నడు. నా ప్రాణాలు కాపాడిండు. డాక్టర్ సంజయ్ నాకు బిడ్డ లాంటి వాడు. రాష్ట్రంగానీ, దేశంగానీ బాగుపడ్డదా..? వెనుపడ్డదా..? అని తెలుసుకునేందు రెండే గీటురాళ్లు. అందులో ఒకటి ఆ రాష్ట్రం లేదా దేశం తలసరి ఆదాయం. 2014లో తెలంగాణ 18వ స్థానంలో ఉండె. ఇప్పుడు అద్భుతమైన పంటలతో ఆర్థికంగా ఎదిగి రూ.3.18 లక్షల తలసరి ఆదాయంతో దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నది. కరెంటు సప్లయ్‌లో కూడా తెలంగాణ నెంబర్ వన్‌గా ఉన్నది. కాబట్టి మీ అందరి



సహకారంతో తెలంగాణ ఇదేవిధంగా ఇంకా ముందుకు పోవాలి. డాక్టర్ సంజయ్ స్థానిక బిడ్డ. ఆయనను మీరంతా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు. బీడీ కార్మికులు కష్టజీవులు.. వారి బాధలను కండ్లారా చూశాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమోషనల్ అయ్యారు. ఎవరూ దరఖాస్తు పెట్టకముందే బీడీ కార్మికులకు పెన్షన్‌లు మంజూరు చేశాను. కొత్తగా నమోదైన బీడీ కార్మికులకు తప్పకుండా పెన్షన్ మంజూరు చేస్తాను.. ఇది నా వాగ్దానం, రంది పడాల్సిన అవసరం లేదని కేసీఆర్ పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఎన్నో ఏండ్ల నుంచి మీ సేవలో ఉన్నారని కేసీఆర్ గుర్తు చేశారు. పార్టీల యొక్క నడవడిక, వైఖరి గురించి ఆలోచించాలి. గతంలో అవకాశం ఇస్తే ఏం చేశారో ఆలోచించాలి. ఉద్యమం ప్రారంభించినప్పుడు మీరు చాలా మంది ఉన్నారు. మెట్‌పల్లి, కోరుట్లకు వచ్చాను. మీరంతా కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. బీఆర్ఎస్ పదేండ్ల ప్రభుత్వంలో, 50 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏం జరిగిందో మీ సొంత అనుభవంలో ఉంది. అవన్నీ బేరీజు వేసుకోవాలి. ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ సూచించారు. చేనేత కార్మికులు సిరిసిల్ల,



భూదాన్ పోచంపల్లి, దుబ్బాకలో ఆరేడుగురు చనిపోవడం.. మేం పోయి ఆ శవాలను పట్టుకొని ఏడ్వడం జరిగాయని కేసీఆర్ గుర్తు చేశారు.

## ఢిల్లీలో పెరిగిన కాలుష్యం..స్కూళ్లు మూసివే

న్యూఢిల్లీ, నవంబర్ 3ః పెరుగుతున్న కాలుష్య స్థాయిల దృష్ట్యా ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలలను వచ్చే రెండు రోజుల పాటు మూసివేయనున్నట్లు ముఖ్యమం త్రి అరవింద్ కేజ్రీవాల్ నవంబర్ 2న రాత్రి ప్రకటించారు. జాతీయ రాజధానిలో కాలుష్య స్థాయిలు ఈ సీజన్‌లో మొదటిసారిగా తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశించాయి. దీంతో రాబోయే రెండు వారాల్లో మరింత పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 'ఎక్స్'లో పోస్టు చేసిన అరవింద్ కేజ్రీవాల్.. 'పెరుగుతున్న కాలుష్య స్థాయిల దృష్ట్యా, ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలలు రాబోయే 2 రోజుల పాటు మూసివేయబడతాయి' అని తెలిపారు. నేషనల్ క్యాపిటల్ రీజియన్, పరిసర ప్రాంతాలలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా, నవంబర్ 3, 4 తేదీల్లో అన్ని పాఠశాలల్లో ఆన్‌లైన్ విధానంలో తరగతులు నిర్వహించాలని నిర్ణయిం చారు. అయితే, పాఠశాలలు ఉపాధ్యాయులు, సిబ్బంది కోసం మాత్రం పాఠశాలలు తెరిచే ఉంటాయని' అధికారులు వెల్లడించారు.

## మద్దతు కోసం కాళ్లు పట్టుకున్న నేత

జైపూర్, నవంబర్ 3 రాజస్థాన్‌లో కాంగ్రెస్‌లో టికెట్ల కేటాయింపు అసమ్మతికి దారితీస్తోంది. గతంలో సచిన్ పైలట్ నేతృత్వంలో తిరుగుబాటు జరిగినప్పుడు.. ఆయన వెంట ఉన్న రెబ ల్స్‌లో కొందరికి ఈసారి టికెట్లు నిరాకరించింది కాంగ్రెస్ అధిష్టానం. దీంతో వాళ్ల అనుచరులు ఆందోళనలకు దిగారు. ఇదిలా ఉండగానే కాంగ్రెస్ అభ్యర్థి ఒకరు.. ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలం టూ ఎమ్మెల్యే అభ్యర్థి కాళ్లు పట్టుకోబోయారు. రాజ్‌గఢ్-లక్ష్మణ్‌గఢ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జో హారీలాల్ మీనాను కాదని.. తాజాగా రిటైర్డ్ అయిన ప్రభుత్వ అధికారి మంగీలాల్ మీనాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది. దాంతో.. ఇదే స్థానం నుంచి టికెట్ ఆశించిన రాహుల్ మీనా భంగపడ్డా రు. కొన్ని రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసిన రాహుల్.. తాజాగా మూడో జాబితా ప్రకటన తర్వాత రాజస్థాన్‌కు తిరిగొచ్చారు. రాజ్‌గఢ్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశమై.. తన ఆవేదనను వెలిబు చ్చారు. ఆ సమయంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశం కొనసాగుతుండగానే అక్క డికి వచ్చిన మంగీలాల్ తనకు అండగా నిలవాలని మోకాళ్లపై కూర్చొని రాహుల్‌ను వేడుకున్నారు. ఒక సోదరుడిలా భావించి తనకు మద్దతు ఇవ్వాలంటూ ఆయన కాళ్లు పట్టుకోబోయారు కూడా. రాహుల్ ఒకింత ఇబ్బందికి గురై.. పాదాలను తాకకుండా మంగీలాల్‌ను ఆపారు.

# వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విస్ట్

(మొదటి పేజి తరువాయి)

కుదరలేదు. ఈ సమయంలో వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. తొలుత కాంగ్రెస్‌లో వైఎస్సార్‌టీపీ విలీనం చేయాలని షర్మిల భావించగా.. హస్తం పార్టీతో అవగాహన కుదరకపోవడంతో వెనక్కి తగ్గారు. కానీ అనూహ్యంగా షర్మిల ఊహించని ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌టీపీ పోటీ చేయడం లేదని, కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌టీపీ శ్రేణులు, వైఎస్సార్ అభిమానులందరూ కాంగ్రెస్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఓటు బ్యాంక్ చీలకూడదనే కారణంతో కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. మీడియా ముందు ప్రకటించడమే కాకుండా.. కాంగ్రెస్‌కు మద్దతివ్వడంపై రాహుల్ గాంధీకి షర్మిల లేఖ కూడా రాశారు. ఈ క్రమంలో షర్మిల చేసిన ప్రకటనపై తెలంగాణ కాంగ్రెస్ స్పందించింది. థ్యాంక్యూ షర్మిల గారు అంటూ తెలంగాణ కాంగ్రెస్ అధికారిక



ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్ట్ పెట్టింది. ఈ సందర్భంగా షర్మిలకు ధన్యవాదాలు తెలిపింది. కాంగ్రెస్‌కు మద్దతివ్వడంతో రాహుల్ గాంధీకి రాసిన లేఖను వైఎస్ షర్మిల తన అధికారిక ట్విట్టర్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. దీనిని షేర్ చేసి టీ కాంగ్రెస్.. థ్యాంక్యూ షర్మిల గారు అంటూ రిప్లై ఇచ్చింది. దీంతో ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. అయితే కేసీఆర్ నీచ పాలనను అంతమొందించేందుకే కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్లు షర్మిల మీడియా సమావేశ లో తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయని, కేసీఆర్‌ను అధికారం నుంచి దించడానికి ఎలాంటి కఠిన నిర్ణయానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్ కోసం ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా త్యాగం చేస్తున్నట్లు షర్మిల తెలిపారు. కేసీఆర్ ఓడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కాంగ్రెస్ గెలుపు అవకాశాలను అడ్డుకోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ విషయాన్ని వైఎస్సార్‌టీపీ శ్రేణులందరూ అర్థం చేసుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని వైఎస్సార్ అనుకున్నారని షర్మిల గుర్తు చేశారు. ఢిల్లీలో తాను సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను కలిసినప్పుడు తనను కుటుంబసభ్యురాలిగా చూశారని పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్‌లో విలీనం కుదరకపోవడంతో షర్మిల ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు ప్రకటించారు. 119 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతున్నామని, ఆశావాహులు దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. విలీనానికి రేవంత్ రెడ్డి అడ్డుకట్ట వేశారని, అందుకే షర్మిల విలీనంపై వెనక్కి తగ్గారనే ప్రచారం నడిచింది. కానీ ఏమైందో ఏమో కానీ చివరికి మళ్లీ కాంగ్రెస్‌కే షర్మిల జై కొట్టడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

## పేద, మధ్యతరగతి ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో భరోసా

– మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యపేట,నవంబర్3 పేద, మధ్యతరగతి ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో భరోసా అని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని చెప్పారు. ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేటలో తన సతీమణి సునితతో కలిసి మంత్రి జగదీశ్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్‌కు వేసిన ఓటు కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని చెప్పారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అన్నపూర్ణ పథకం, ఆసరా పెన్షన్ల పెంపు, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, రైతుబంధు రూ.16 వేలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, కేసీఆర్ ఆరోగ్యరక్షకు రూ.15 లక్షలు, సౌభాగ్యలక్ష్మి రూ.3 వేలు, మహిళలకు జీవనభృతి, రూ.4 వందలకే గ్యాస్ సిలిండర్, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు.

## మాటలతో వస్త్రాపహరణం చేశారుః మహువా



న్యూఢిల్లీ, నవంబర్ 3ః పార్లమెంటు ఎథిక్స్ కమిటీపై బెంగాల్ టీఎంసీ ఎంపీ మహువా మొయిత్ర తీవ్ర ఆరోపణలు చేశారు. వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ నుంచి ముడుపులు తీసుకు ని లోక్‌సభలో ప్రశ్నలు అడిగినట్లు వచ్చిన ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ విచారణకు గురువారం మ హువా హాజరయ్యారు. అయితే విచారణ మధ్యలోనే మహువా, కమిటీలోని విపక్ష ఎంపీలు వాకౌట్ చేశారు. 'ఇదేం సమావేశం? వారంతా నీచమైన ప్రశ్నలు అడిగారు' అని మహువా విలేకర్లతో వ్యా ఖ్యానించారు. 'నీ కళ్లలో నుంచి నీళ్లు వస్తున్నాయి' అన్నారు. నా కళ్లల్లో నీళ్లు ఉన్నాయా? చూడం డి' అని అన్నారు. సమావేశంపై ఆమె లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. ఎథిక్స్ కమిటీ చైర్మన్ సోన్ కర్ విచారణ సందర్భంగా తనను మాటలతో వస్త్రాపహరణం చేశారని ఆరోపించారు. వీటిని కమిటీ చైర్మన్, బీజేపీ ఎంపీ వినోద్ సోన్‌కర్ ఖండించారు.

## బనారస్ హిందూ యూనివర్సిటీ విద్యార్థినిపై లైంగిక వేధింపులు

వారణాసి, నవంబర్ 3 ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్య వహిస్తున్న వారణాసిలోని ఐఐటీ-బీహెచ్‌యూ క్యాంపస్‌లో దారుణం చోటుచేసుకొంది. ముగ్గ రు వ్యక్తులు ఓ విద్యార్థినిని ఆమె ఉండే హాస్టల్ సమీపంలోనే వేధించి, దుస్తు లు తొలగించి వీడియో తీశారు. బాధితురాలి కథ నం ప్రకారం బుధవారం రాత్రి ఆమె ఒక స్నేహితుడితో కలిసి హాస్టల్‌కు దగ్గరలో ఉన్న కర్మన్ బాబా దేవాలయానికి వెళ్లింది.

అక్కడకు మోటార్ సైకిల్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆమెను బలవంతం గా ఒక మూలకు తీసుకెళ్లి ఆమె దుస్తులు విప్పి ఫొటోలు, వీడియో తీశారు. ఫోన్ నెంబర్ తీసుకొని వదిలిపెట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై గురువారం వందలాది మంది బీహెచ్‌యూ విద్యార్థులు ధర్నాచేశారు. బయటి వ్యక్తుల ను వర్సిటీ ప్రాంగణంలోకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. 'ఐఐటీ లాంటి ఉన్నత వి ద్యా సంస్థలు సురక్షితం కాదా? ప్రధాని నియోజకవర్గంలో ఒక విద్యార్థిని భయం లేకుండా సంచ రించలేదా?' అని కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ ప్రశ్నించారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు ఆనందదాయకం

(మొదటి పేజి (తరువాయి)

తీసుకోవడం శుభసూచకం అన్నారు.కాగా 2023సంవత్సరంలో జర్నలిస్టులకు అక్రెడిటేషన్ మంజూరు లో తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా సీనియర్ జర్నలిస్ట్ లు జీఓ 142 తో తీవ్రంగా నష్టపోయారన్నారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో దాదాపు ఇరవై ఐదు వేల మంది అక్రెడిటేటెడ్ జర్నలిస్టులు ఉండగా ప్రస్తుతం ఆసంఖ్య పది వేలు కూడా దాటే పరిస్థితి లేదన్నారు.పది సంవత్సరాలు అక్రెడిటేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రస్తుత అక్రెడిటేషన్ తో సంబంధం లేకుండా ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్టం లో అర్హత కలిగి ఇంకా అక్రెడిటేషన్ పొందని జర్నలిస్టులకు మరో కమిటీ వేసి అక్రెడిటేషన్ లు మంజూరు చేయాలని కోరారు

.అలాగే నివాసం యోగ్యమైన స్థలాలు మంజూరు చేయాలని కోరారు.ఇంకా ఆయన మాట్లాడుతూ ఇంటి

స్థలాలు మంజూరు తో పాటు వెంటనే గృహలు నిర్మించి ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టులకు రెక్కాడితే తప్ప డొక్కా డని పరిస్థితులలో జర్నలిస్టులు ఉన్నారని

,చాలీ చాలని వేతనాలతో బతుకు బండి ఈడుస్తున్నారని,అలాగే జర్నలిస్ట్ వృత్తి లో 10 సంవత్సారాలు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల లో మాదిరిగా పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు.

## కెనడాకి బైబై చెబుతున్న విదేశీయులు

– కారణం ఇదే?



కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు ప్రజల్లో రోజురోజుకి వ్యతిరేకత పెరుగుతోంది. ఖలిస్తానీ నేత హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారత్ హస్తం ఉందని అసత్య ఆరోపణలు చేసిన ట్రూడోకు కెనడాలో జనాదారణ గణనీయంగా పడిపోయింది.ట్రూడో రోజురోజుకు.. కెనడా ప్రజల మద్దతు కోల్పోతున్నారని, ఆయన నాయకత్వ పటిమపై కెనడా ఓటర్లకు విశ్వాసం సన్నగిల్లుతోంది.దాదాపూ 60 శాతం మంది ప్రజలు ట్రూడో పదవి నుంచి వైదొలగాలని కోరుకుంట ంండగా.. ఇదే సమయంలో ప్రతిపక్ష నేతకు పాపులారిటీ పెరిగిపోయిందని గ్లోబల్ న్యూస్ పోల్ సర్వే చెబుతోంది. ప్రస్తుత ప్రతిపక్ష నేత పియరీ పోయిలివ్రే దాదాపు 40 శాతం మంది కెనడా ప్రజలు మొగ్గు చూపుతుండగా.. ట్రూడో నేతృత్వంలోని లిబరల్ పార్టీ 30 శాతం ఓట్లకే పరిమితం కానుంది. ట్రూడో ఆద్వర్యంలో కెనడా ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. దీనికి తోడు అక్కడి గృహ, ఆరోగ్య సమస్యల పరిష్కారంలో కూడా ట్రూడో సర్కార్ విఫలమైందని సర్వేలో పాల్గొన్న వారు వెల్లడించారు. ఈ మూడు రంగాల్లో ప్రతిపక్ష నేత పియరీ వద్ద మెరుగైన ప్రణాళికలు ఉన్నట్లు పోల్స్‌లో పాల్గొన్న వారు చెబుతున్నారు.

## ఎన్నికల వేళ గుడి బాట పట్టిన నేతలు



న్యూఢిల్లీ, నవంబర్ 3ఃఎన్నికల్లో పోటీ చేసే నేతలు రాజస్థాన్‌లోని మా భగవతి దేవా ల యానికి పరుగులు తీస్తున్నారు. శతాబ్దాల చరిత్రగల ఈ గుడి శక్తిపురి, శివపురి, విష్ణు పురి కోటల మ ధ్య ఉంది. అందుకే దీనిని మా త్రిపుర సుందరి దేవాలయం అని కూడా పిలుస్తారు. శ్రీ యంత్రం, 18 చేతులుగల ఈ అమ్మవారు రాజ్యాధికారాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది. అందుకే సర్పంచ్ స హా ఎంపీ, ఎమ్మెల్యే పదవుల కోసం పోటీ పడేవారు ఇక్కడికి వచ్చి, ప్రత్యేక పూజలు చేస్తూ ఉంటా రు. 2013లో జరిగిన రాజస్థాన్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజున బీజేపీ నేత వసుంధర రాజే సింధియా ఈ గుడిలోనే ఉండిపోయారు. రోజంతా ఇక్కడే ఉండి పూజలు చేశారు.

## అణగారిని వర్గాలకు అన్నిరకాల మేళ్లు

పల్నాడు,నవంబర్3 ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఏం చేశామో చెప్పేందుకే సామాజిక న్యాయభేరి బస్సుయాత్ర చేస్తున్నామని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. యాత్ర సందర్భంగా శుక్రవారం మాచర్ల నియోజకవర్గం రెంటచింతలలో ఆయన పార్టీ సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్స్ తో సమావేశమయ్యారు. 2019 మాదిరిగానే 2024లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ ఇచ్చామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేవలం సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందనేది అవాస్తవమన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాలవి తప్పుడు ఆరోపణలని దుయ్యబట్టారు. సీఎం జగన్ పాలనలో ఏపీ ప్రజల తలసరి ఆదాయం పెరిగిందన్నారు. సీఎం జగన్ విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఫిషింగ్ హార్బర్స్, పోర్టులు నిర్మిస్తున్నామని, అభివఅద్ధి విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.రాషష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో బస్సుయాత్ర జరుగుతుందని తెలిపారు. మాచర్ల నియోజకవర్గానికి ఈ నాలుగున్నరేళ్లలో డీబీటీ ద్వారా రూ. 890కోట్లు , రూ. 300 కోట్లు నాన్ డీబీటీ ద్వారా ఖర్చు చేశామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అనేక అభివఅద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఇదే మీటింగ్‌లో పాల్గన్న ఎంపీ లావు శ్రీకఅష్ణదేవరాయలు తెలిపారు. నాలుగున్నరేళ్ళ పాలనలో ఒకటి, అర లోపాలు ఉంటే ఉండవచ్చన్నారు.

# చిందే ప్రతి రక్తపు బొట్టుకు అమెరికా, పశ్చిమ దేశాలదే బాధ్యత !

ప్రపంచ శాంతి కోసం, మారణ కాండల నివారణకు ఏర్పాటు చేసుకున్న ఐక్యరాజ్య సమితి మరోసారి విఫలమైంది. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రా యెల్ సాగిస్తున్న హత్యా కాండ నివారణను అది అడ్డుకోలేక పోయింది. ప్రతి రోజూ పిల్లలు, మహి ళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికే వీటో చేసి మరోసారి తన నైజాన్ని వెల్లడించింది. సమితి తీర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతు న్న అణచివేత-ప్రతిఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు శాంతి నెలకొనేందుకు, పాలస్తీనాకు మద్దతుగా ప్రవేశపెట్టిన 34 తీర్మానాలను అమెరికా వీటో చేసిం ది. కాగా, యూదులను సమర్ధిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబ నాన్‌పై దాడి, సిరియా గోలన్ గుట్టలను ఆక్రమించుకోవటంతో సహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికా అడ్డుకుంది. దుర్మార్గం ఏమంటే జెరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాస చేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దాని భవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది. పాలస్తీనా ప్రాంతాల్లో మారణ కాండకు పాల్పడ ుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ, ఉగ్రవాదులు అయిన ప్పటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపు బొట్టుకూ బాధ్యత నుంచి తప్పించుకోలేవు.

గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నపుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరం అనేది స్పష్టం. లక్ష మంది జనాభా ఉన్న కరీబియన్ ప్రాంత దేశమై న సెయింట్ విన్సెంట్, నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీ లో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్యబద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువా ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14 మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్య దేశాలలో ఏ ఒక్కటి కాదన్నా దానికీ అదే గతి పట్టటం పెద్దలోపం. ఇజ్రాయెల్ దుర్మార్గం, క్యూబాపై అమెరికా అమలు జరుపుతు న్న అష్టదిగ్బంధ నాన్ని ఖండిస్తూ ప్రతి సంవత్సరం అత్యధిక మెజారిటీ దేశాలు తీర్మానాలు చేస్తు న్నా జరుగుతున్నదేమీ లేదు. గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివే యాలని సాధారణ అసెంబ్లీలో 121 దేశాలు అనుకూలంగా, 14 వ్యతిరేకంగా ఓటుచేయగా మనతో సహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానా లను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి.

మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఏర్పడిన నానాజాతి సమితిలో భద్రతా మండలి మాదిరి వ్యవస్థలో ఉన్న 15 సభ్యదేశాలకూ వీటో హక్కు ఉండటంతో ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేక అది ఘోరంగా విఫలం కావటమే కాదు, రెండవ ప్రపంచ యుద్ధాన్ని కూడా అడ్డుకోలేకపోయింది.రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత విజేతలుగా ఉన్న దేశాల ప్రమేయంతో ఏర్పడిందే ఐరాస. 1945లో అది ఉనికిలోకి వచ్చినపుడు అమెరికా, సోవియట్ యూనియన్, చైనా, బ్రిటన్, ఫ్రాన్సులకు వీటో హక్కు కల్పించారు. తొలి రోజుల్లో ఐరాస సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలిలో అమెరికా, పశ్చిమ దేశాల అనుకూలురే ఎక్కువ.

దాంతో వారికి అనుకూలమైన తీర్మా నాలను సోవియట్ అడ్డుకుంది. 2022 మే నెల వరకు సోవియట్, తరువాత దాని వారసురాలిగా ఉన్న రష్యా 121సార్లు, అమెరికా 82, బ్రిటన్ 29, చైనా 17, ఫ్రాన్సు 16సార్లు వీటోను ప్రయోగించాయి. వీటో హక్కు ప్రజా స్వామ్య బద్ధం కాదన్నది నిజమే అయినప్పటికీ అది లేకపోతే తొలి రోజుల్లో తమ కూటమికి ఉన్న బలంతో మొత్తం ప్రపంచాన్ని అమెరికా తనపెత్తనం కిందకు తెచ్చుకొని ఉండేది.

# ఆస్పత్రి నుంచి చంద్రబాబు డిశ్చార్జ్

– ఎల్వీప్రసాద్‌లో కంటి పరీక్షలకు సిద్ధం



హైదరాబాద్,నవంబర్3 టీడీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం చంద్రబాబు హాస్పిటల్ నుంచి శుక్రవారం డిశ్చార్జి అయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎ÷-రంటరాలజీ ఆస్పత్రి వైద్యులు చంద్రబాబును డిశ్చార్జ్ చేసినట్లు సమాచారం. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయంలో చంద్రబాబు వెంట ఆయన భార్య భువనేశ్వరి ఉన్నారు. ఏఐజీ నుంచి డిశ్చార్జ్ అయిన చంద్రబాబు అనంతరం జూబ్లీహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో చికిత్స తీసుకోనున్నారని తెలిసిందే. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 52 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న చంద్రబాబుకు అనారోగ్య కారణాల రీత్యా ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. గన్నవరం నుంచి చంద్రబాబు హైదరాబాద్ చేరుకున్నారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో బుధవారం సాయంత్రం ఏఐజీ వైద్యుల బృందం చంద్రబాబును పరీక్షించింది. ఆయన తెలిపిన సమస్యలు విన్న డాక్టర్లు గురువారం ఆస్పత్రికి రావాల్సిందిగా సూచించారు. డాక్టర్ల సూచన మేరకు చంద్రబాబు వైద్య పరీక్షల కోసం గురువారం ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. గ్యాస్ట్రోఎ÷-రంటరాలజీ నిపుణులు డాక్టర్ కె.రాజేష్ ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్‌తో పాటు కార్డియాలజీ, పల్మనాలజీ, డెర్మటాలజీ విభాగాలకు చెందిన డాక్టర్ల టీమ్ చంద్రబాబుకు వైద్య పరీక్షలు చేసింది.

## గాజా దాడులపై స్పందించిన ఏంజెలీనా జోలి



న్యూ ఢిల్లీ, నవంబర్ 3 ప్రముఖ హాలీవుడ్ నటి, యూఎన్‌హెచ్‌ఆర్‌సీ మాజీ అంబాసిడర్ ఏంజెలీనా జోలి ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంపై స్పందించారు. గాజా ప్రజలపై ఇజ్రాయెల్ దమన కాండ కొనసాగుతున్నదని జబాలియా శరణార్థి శిబిరం ఉన్న అపార్ట్‌మెంటుపై రెండు రోజులక్రితం జరిగిన వైమానిక దాడిని ఉద్దేశించి అన్నారు. అది ఎక్కడికీ పారిపోవడానికి వీలులేక ఇరుక్కుపోయి న జనాభాపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి అంటూ విమర్శించారు. దీనికి ఇజ్రాయెల్ పూర్తి బాధ్య త వహించాల్సి ఉంటుందని సోషల్ మీడియా వేదికగా చెప్పారు. జబాలియా శరణార్థి శిబిరంలో జరిగిన విధ్వంసాన్ని వివరిస్తూ ఒక ఫొటోను పోస్ట్ చేశారు. గాజా గత దాదాపు రెండు దశాబ్దాలుగా బహిరంగ జైలుగా ఉందని, ప్రస్తుతం అది చాలా వేగంగా సామూహిక సమాధిగా మారుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటివరకు అక్కడ చనిపోయిన వారిలో 40 శాతం మంది అమాయక పిల్లలు ఉన్నారని వాపోయారు. కుటుంబాలకు కుటుంబాలే హత్యకు గురవుతున్నాయన్నారు. యావత్ ప్రపంచం సాక్షిగా ప్రభుత్వాల మద్దతుతో పిల్లలు, మహిళలు సహా మిలియన్ల కొద్ది పాలస్తీనియ న్లు అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా ఆహారం, ఔషధాలు, మానవతా సహాయం అందకుండా సమష్టిగా శిక్షించబడ్డారని విమర్శించారు. కాల్పుల విరమణకు నిరాకరించడం, ఇజ్రాయెల్, హమా స్‌లలో ఒకదానిపై చర్యలు తీసుకోకుండా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని అడ్డుకోవడం ద్వారా ప్రపంచ నాయకులు ఈ నేరాలకు ఉద్దేశపూర్వకంగా సహకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐ క్యరాజ్య సమితి శరణార్థుల ఏజెన్సీ యూన్‌హెచ్‌ఆర్‌సీకి ఏజెలీనా జోలి 20 ఏండ్లపాటు అంబాసిడ ర్‌గా పనిచేశారు. అయితే రెండేండ్ల క్రితం ఆమె తన బాధ్యతల నుంచి తప్పుకున్నారు.

## ఎన్నికలకు నోటిఫికేషన్‌ను విడుదల

హైదరాబాద్,నవంబర్3 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో నామినేషన్ల ప్రక్రియ కూడా షురూ అయింది. ఈ నెల 10 వరకు నామపత్రాలను స్వీకరిస్తారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. నామినేషన్లను ఆన్‌లైన్‌లో పూర్తిచేసి ఆ దరఖాస్తును రిటర్నింగ్ అధికారికి భౌతికంగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ నెల 13న నామినేషన్లను పరిశీలిస్తారు. 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు.

అదేరోజు సాయంత్రం అభ్యర్థుల తుదిజాబితాను ప్రకటిస్తారు. రాష్ట్రంలోని 119 నియో జకవర్గాలకు ఈ నెల 30న పోలింగ్ జరుగనుండగా.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. పోలింగ్ ప్రక్రియ మొత్తం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం)ల ద్వారా నిర్వహించనున్నారు. కాగా, నామినేషన్ల సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగుసెట్ల నామినేషన్లు వేయవచ్చు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయకూడదు.

## 70 మంది సమితి సహాయ సిబ్బంది మృతి



గాజా సిటీ, నవంబర్ 3 ఇజ్రాయెల్ దాడులతో గాజా నగరంలో విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రోజులుగా శరణార్థి శిబిరాలపైనా దాడులు జరుగుతుండటంతో గాజాలో సు రక్షిత ప్రాంతమనేదే కరవైందని ఐక్యరాజ్య సమితి సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో అక్టోబ రు 7 నుంచి ఇప్పటిదాకా సహాయక చర్యల్లో పాల్గొంటున్న వారిలో 70 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఐరాస రిలీఫ్ అండ్ వర్కర్స్ ఏజెన్సీ (యూఆర్‌డబ్ల్యూఏ) తెలి పింది. ఆ సంస్థ కమిషనరు ఫిలిప్ తొలిసారి గాజాలో సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బందిని పరామర్శించారు. 'మానవతా సాయంలో ఇలాంటి కఠిన పరిస్థితులను ఇప్పటి వరకూ చూడలేదు. మా సిబ్బం దిలో చాలామంది విడిపోయారు. వారిలో కొంత మంది ఆచూకీ గల్లంతైంది. కానీ మా సిబ్బంది సహాయక చర్యలు కొనసాగించేందుకు నిరంతరం పని చేస్తున్నారు. గాజాలోని ప్రజలకు మద్దతుగా మా సహాయక చర్యలు కొనసాగుతాయి' అని ఫిలిప్ తెలిపారు.

## అమెరికాలో ఖమ్మం విద్యార్థికి కత్తిపోట్లు

వాషింగ్టన్,నవంబర్3 అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో కత్తిపోట్లకు గురైన ఖమ్మం జిల్లా విద్యార్థి వరుణ్ రాజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉంది. లూథరన్ దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన ఇంకా కోమాలోనే ఉన్నాడు. లైఫ్‌సపోర్టుపై ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై అమెరికా ఆందోళన వ్యక్తంచేసింది. ఈ క్రూరమైన దాడి తమను తీవ్రంగా కలచివేసిందని, అతడు త్వరగా కోలుకోవాలని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి ఆకాంక్షించారు. ఈ కేసుపై ఏవైనా సందేహాలుంటే స్థానిక చట్టాలను కూడా పక్కనపెడుతామన్నారు.

దాడి అనంతరం నిందితుడిని అరెస్టు చేశామని, అతనిపై హత్యాయత్నం కేసు నమోదుచేశామని వెల్లడించారు. దర్యాప్తు కొనసాగుతున్నదని, దాడికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు.

ఖమ్మం జిల్లా మామిళ్లగూడెంకు చెందిన 24 ఏండ్ల పుచ్చా వరుణ్ రాజ్ అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో ఎంఎస్ చదువుతున్నాడు. రోజూలాగే అక్టోబర్ 31న జిమ్‌కు వెళ్లిన వరుణ్.. తిరిగి ఇంటికి వెళ్తుండగా ఓ దుండగుడు కత్తితో పొడిచాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అయితే తీవ్రమైన నరాల బలహీనత ఏర్పడి ఎడమవైపు పాక్షిక వైకల్యం బారినపడే అవకాశం ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## ఇజ్రాయెల్‌పై దాడి ఉగ్రవాద చర్యే

– ఎస్. జైశంకర్



రోమ్, నవంబర్ 3ః ఉగ్రవాద చర్య ఎప్పటికీ ఆమోదయోగ్యమైనది కాదని భారత విదే శాంగశాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఇటలీలోని రోమ్‌లో విదేశీ వ్యవహారాలు, రక్షణ కమిషన్ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆయన.. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం గురించి ప్రస్తావించారు. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న జరిగిన దాడులు ఉగ్రవాద చర్యేనన్నారు. ఇది ఎంత మాత్రమూ ఆమోద యోగ్యం కాదని.. అదే సమయంలో పాలస్తీనా సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరముందని తెలిపారు.'అక్టోబర్ 7న జరిగింది ఉగ్రవాద చర్యే. దాని వల్లే ఇజ్రాయెల్-గాజాలో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం జరుగుతోన్న ఈ ఘర్షణలు అక్కడ సర్వసాధారణం కాబోవని, మళ్లీ స్థిరత్వం ఏర్పడుతుం దని ప్రతి ఒక్కరు నమ్మకంతో ఉండాలి. ఇప్పుడు మనం రెండు భిన్నమైన సమస్యలకు పరిష్కారం వెతకాలి. ఉగ్రవాదమైతే దానికి వ్యతిరేకంగా మనమంతా కలిసికట్టుగా పోరాడాలి. కానీ, ఇక్కడ పాల స్తీనాకు సంబంధించిన అంశం కూడా ఉంది. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లకు పరిష్కా రం చూపించాలి. 'టూ స్టేట్స్ విధానం' సరైన పరిష్కారమని మా అభిప్రాయం. యుద్ధం, ఉగ్రవాదం వల్ల పరిష్కారం లభించదు. ఈ సమస్యకు చర్చలు, సంప్రదింపుల ద్వారానే పరిష్కారాన్ని అన్వేషిం చాలి. ఇందుకు మేం మద్దతిస్తాం. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మానవతా చట్టాలను గౌరవిస్తారని విశ్వసిస్తున్నాం'అని జైశంకర్ తెలిపారు.

## ఫిబ్రవరి 11న పాక్ సార్వత్రిక ఎన్నికలు

ఇస్లామాబాద్, నంబర్ 3 పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫి బ్రవరి 11న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ఆ దేశ సుప్రీంకోర్టుకు తెలిపింది. జనవ రి 29 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుందని పాకిస్థాన్ ఎన్నికల సంఘం న్యాయవా ది సజీల్ స్వాతి సుప్రీంకోర్టుకు తెలిపారు.

నేషనల్ అసెంబ్లీ అండ్ పావిన్షియల్ లెటిస్లేచర్ ఎన్నిక లను 90 రోజుల్లోగా నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2022 ఏప్రిల్‌లో నేషనల్ అసెంబ్లీ అవిశ్వాస తీర్మానంతో ఇమ్రాన్ ఖాన్‌ను ప్రతిపక్షం గద్దెదించింది. ఆ తర్వాత పాక్‌లో రాజకీయ సంక్షో భం నెలకొన్నది.

## 8న విద్యాసంస్థల బంద్

– వామపక్ష విద్యార్థుల పిలుపు

నంద్యాల,నవంబర్3: డప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయొద్దని నవంబర్ 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కోరారు. శు క్రవారం నాడు బంద్‌కు సంబంధించిన పోస్టర్లను నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాసులు, పిడిఎస్‌యు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రాంబాబు, ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్, ఐసా జిల్లా నాయకుడు రంగస్వామి, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మర్రిస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహానంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దం కు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యాయన్నారు. బ్రాహ్మణీ ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థానలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామీలు మాత్రం ఇస్తూ, చేస్తూ వస్తున్నాయని, చివరికి, తక్కువ సామర్థ్యంతో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకస్తాపన చేసిందన్నారు. చదువుకున్న యువత వలస వెళు తున్నారని, ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమనే పరిశ్రమ పూర్తయితే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. అందుకోసం విద్యార్థులు, యువకులు కలిసి ఈనెల 8న జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు నవీన్ , ఎస్ ఎఫ్. ఐ నాయకులు హరివర్ధన్, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బనగానపల్లి కరువుపై నివేదిక

– జిల్లా వ్యవసాయ అధికారి వెల్లడి

నంద్యాల,నవంబర్3 రాష్ట్ర ప్రభుత్వం బనగానపల్లెను కరువు మండలంగా ప్రకటించిందని, ఎండిన పంటలపై నివేదికలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ మోహన్ రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని పాతపాడు, పసుపుల , చిన్న రాజుపాలెం గ్రామాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. పసుపుల గ్రామపంచాయతీ పరిధిలో పత్తి, మొక్కజొన్న, కంది పంటలను, పాతపాడు,

చినరాజుపాలెం గ్రామాల్లో కంది, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. రైతులు ఎండిన పంటలను జిల్లా వ్యవసాయ అధికారికి చూపించారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి వర్షాలు లేక పంటలు ఎండిపోయాయని, తమను ఆదుకోవాలని రైతులు కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత పంటల పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. వీలైనంతవరకు పంటలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, ఏఈఓ ఓబులేసు, పసుపల, పాతపాడు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు కల్పన, స్వామినాథన్, పాతపాడు ఎంపీఈఓ శైలజ, రైతులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట మేయర్ పారిజాత నరసింహా రెడ్డి ఇంట్లో ముగిసినఐటీ సోదాలు

హైదరాబాద్,నవంబర్3: బడంగ్‌పేట మేయర్ పారిజాత నరసింహా రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. నగదు, పలు కీలక పత్రాలను అధికారులు తీసుకెళ్లారు. పారిజాతతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లపై ఐటీ అధికారులు గురువారం ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, పారిజాత ఇంటి నుంచి అధికారులు అర్ధరాత్రి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా రూ.8 లక్షల నగదు, కొన్ని పత్రాలు తీసుకెళ్లినట్లు తెలుస్తున్నది.

అదేవిధంగా ఈ నెల 6న ఐటీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలంటూ నోటీసులు జారీచేశారు. వ్యాపార లావాదేవీలకు పన్ను ఎగవేత జరిగినట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. ఆమె మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేయాలనుకున్న విషయం తెలిసిందే. కాగా, హహేశ్వంరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నివాసంతోపాటు, రిలయ్ ఎస్టేట్ ఆఫీసుల్లో సోదాలు నిర్వహించారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీప బంధువు, రియల్టర్ గిరిధర్ రెడ్డి ఇండ్లపై కూడా దాడులు జరిగాయి. ఇక కేఎల్ఆర్ ఇంట్లో ఐటీ అధికారులు మరోసారి సోదాలు నిర్వహిస్తున్నారు.


# బి ఆర్ ఎస్ ను విడిన బషీరాబాద్ సర్పంచ్ ప్రియాంక శ్రవణ్ కుమార్



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 03 :- బషీరాబాద్ సర్పంచ్ ప్రియాంక శ్రవణ్ బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి తమ్ముడు సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నవల్గ సర్పంచ్ లాలప్ప సహితం బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మనోహర్ రెడ్డి అత్యధిక మెజార్టీ తో గెలుస్తారు అని తెలిపారు.

# కాంగ్రెస్ చెప్పే మాటలని కల్లభోలు మాటలే ఎవరు కూడా నమ్మి మోసపోవద్దు

– సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 03 :- కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు ఆరు గ్యారెంటీ లకు దిక్కేకడిది అని తాండూర్ బిఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండల పరిధిలోని ఇస్మాయిల్ పూర్, జలాలపూర్, నిల్లపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇస్తున్న మోసపూరిత హామీలతో ఆగం కావొద్దని రోహిత్ రెడ్డి అన్నారు.తనను మరోసారి అఖండ మెజార్టీతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ నాయకుల మాటలకు గ్యారెంటీ లేదని, ఇక ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు.ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు 'ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారాని,60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ప్రతిపక్షాల నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి గోసపడోద్దు ప్రచారంలో పేర్కొన్నారు.ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, నీళ్లపల్లి సర్పంచ్ సువర్ణ ముకుందు,జలల్ పూర్ సర్పంచ్ వసంతమ్మ వెంకటప్ప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యధికంగా ఇళ్ల ధరలు పెరుగుతున్నది అక్కడే.. కొనడం కష్టమే!



ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లోని ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు ఏటేటా భారీగా పెరుగుతున్నాయి. అత్యధికంగా ఇళ్ల ధరలు పెరుగుతున్న నగరాల జాబితాలో భారత్‌కు చెందిన నగరాలు ఉన్నాయి.నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన ప్రైమ్ గ్లోబల్ సిటీస్ ఇండెక్స్ ప్రకారం.. ఈ ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో దేశ ఆర్థిక రాజధానిగా పిలిచే ముంబై నగరం ప్రైమ్ రెసిడెన్షియల్ ధరలలో నాలుగో అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. 6.5 శాతం పెరుగుదలతో నాలుగో స్థానంలో నిలిచింది. గతేడాది సెప్టెంబర్‌లో ఉన్న 22వ ర్యాంక్ నుంచి ఈసారి 18 స్థానాలు ఎగబాకింది.

అలాగే న్యూ ఢిల్లీ, బెంగళూరు నగరాలు కూడా తమ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో మెరుగుదలను నమోదు చేశాయి. న్యూ ఢిల్లీ ఎన్‌సీఆర్ 4.1 శాతం వృద్ధితో ఏడాది క్రితం 36వ ర్యాంక్ నుంచి ఈ ఏడాది 10వ స్థానానికి ఎగబాకిందని నైట్ ఫ్రాంక్ పేర్కొంది. బెంగళూరు ర్యాంక్ గతేడాది 27 నుంచి ఈ ఏడాది 2.2 శాతం వృద్ధితో 17కి పెరిగింది.

ఈ ఏడాది సెప్టెంబర్ వరకూ 12 నెలల కాలంలో 46 మార్కెట్‌లలో వార్షిక ప్రైమ్ రెసిడెన్షియల్ ధరలలో సగటు పెరుగుదల 2.1 శాతంగా నమోదైంది. ఇది గతేడాది మూడో త్రైమాసికం నుంచి నమోదైన అత్యంత బలమైన వృద్ధి రేటు. మొత్తంగా 67 శాతం నగరాలలో ఇళ్ల ధరలు పెరుగుదలను నమోదు చేసినట్లుగా నైట్‌ఫ్రాంక్ నివేదిక పేర్కొంది.

టాప్‌లో మనీలా

ఫిలిప్పైన్స్ దేశ రాజధాని మనీలా 21.2 శాతం వార్షిక ధరల పెరుగుదలతో ఈ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో నిలిచింది. బలమైన దేశ, విదేశీ పెట్టుబడులు ఇందుకు కారణంగా చెప్పవచ్చు. గత ఎనిమిది త్రైమాసికాల నుంచి వరుసగా అగ్రస్థానంలో ఉంటూ వస్తున్న దుబాయ్ ఈసారి టాప్ ర్యాంక్‌ను కోల్పోయింది. ఈ ఏడాది కేవలం 15.9 శాతం

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



వలిగొండ నవంబర్ 3 వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన జిట్టా బాలకృష్ణారెడ్డి అనుచరులు శుక్రవారం భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారు చిలుగూరి సత్తిరెడ్డి,బొల్లు శ్రీనివాస్, కూర రవి, వెంకటేష్,ఒమణాచారి, మహ్మద్ సమ్మద్, కంకల శ్రీను, లగ్గోని వెంకటేశం, కొండూరు సురేష్,పోలేపాక ప్రవీణ్,బొల్లు కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ కుంభం సాగర్ రెడ్డి, నాయకులు కుందారపు కొమురయ్య, పల్లెర్ల రాజు, ఓర్సు అంజయ్య,పల్లెర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆరెస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలి



వలిగొండ నవంబర్ 3 వచ్చే అసంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కూతురు పైళ్ల మాన్వితారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఆమె ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ బీఆరెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, ప్రభుత్వ పథకాలు కాకుండా శేఖర్ రెడ్డి తన స్వంత నిధులతో ఎంతో మంది పేద ప్రజలకు సేవ చేస్తున్నారని, ఆ సంక్షేమ పథకాలు శేఖర్ రెడ్డి గెలుపుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్దన్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, పనుమటి మమత, మొగుళ్ళ శ్రీనివాస్, కీసరి రాం రెడ్డి,గూడూరు శ్రీధర్ రెడ్డి,తుమ్మల వెంకట్ రెడ్డి, సామ రాం రెడ్డి, కీసర్ల సత్తి రెడ్డి, కొమిరెల్లి సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలి



వలిగొండ నవంబర్ 3 భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల వలె కృషి చేయాలని వలిగొండ, రామన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటి ధర్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పైళ్ల శేఖర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల్ రెడ్డి, ఎంపీటీసీ సామ రాంరెడ్డి, గ్రామ ఎన్నికల ఇంచార్జిలు నల్లబోలు నర్సింహా,కీసర్ల సత్తిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, వెంకటాపురం సర్పంచ్ కొత్త నర్సింహా, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజే నియోజకవర్గ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి అమురాజుల శ్రీదేవి నామినేషన్ దాఖలు



తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో నేటి నుండి ప్రారంభమైన అభ్యర్థుల నామి నేషన్ల ప్రక్రియ.ఈ సందర్భంగా మంచి ర్యాల జిల్లా బెల్లం పల్లి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయడానికి బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు.నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజే నియోజకవర్గ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి అమురాజుల శ్రీదేవి రిటర్నింగ్ అధికారి కార్యాలయం అనగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ కు మొదటి సెట్ నామినేషన్ నామినేషన్ పత్రాలు అందజేశారు.

# తెలంగాణ ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకొని కెసిఆర్

– డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



హనుమకొండ జిల్లా ( నవంబర్ 3) : సర్క్యూట్ హౌస్ లోని వరంగల్ వెస్ట్ నియోజకవర్గం అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆఫీసులో జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరోగ్యాన్ని ముఖ్యమంత్రి పట్టించుకోట్లేదని ఆవేదన వ్యక్తం చేసినారు. దేశములో రాష్ట్రంలో మంచి వైద్యము అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. ఈ సారి అధికారం వచ్చాక వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. దేశంలో సరాసరి ఒక వ్యక్తి 14660 ఖర్చు చేస్తుండగ రాష్ట్రంలో 24088 ఖర్చు చేస్తున్నారు. రాష్ట్రంలో మంచి బడ్జెట్ కేటాయించడం లేదు ఒక ప్లానింగ్ లేదు పరికరాలు లేవు డాక్టర్స్ మరియు ఇతర సిబ్బంది లేరు. రాష్ట్టలో ఒక లక్ష జనాభాకు పది బెడ్స్ మాత్రమే వున్నాయి దేశములో స్టాండర్డ్స్ ప్రకారం 22 బెడ్స్ ఉండాలి. పేద రాష్ట్రలైన బీహార్ జార?ండ్ కంటే ర్యాంక్ లో మనము తక్కువ వున్నాము. జనాభా ప్రకారం ఇంకా 95 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కావాలి. పీహెచ్ సి లు ఇంకా 85 కావాలి. ఎలక్షన్ లో కెసిఆర్ ఇచ్చిన జిల్లాకో సూపర్ స్పెషలిటి హాస్పిటల్ అసెంబ్లీకి 100 బెడ్స్ హాస్పిటల్ మండలం కు 30 బెడ్స్ హాస్పిటల్ హామీలను అమలు పరిచలేదు. బస్తి దావకానాలలో 40% సిబ్బంది తక్కువున్నారు. ఆరోగ్యశ్రీ స్కీమ్ అమలుపరచడంలో విఫలమయ్యారు. బిల్లులు చేల్లించక రోగులకు ట్రీట్మెంట్ ప్రైవేట్ హాస్పిటల్స్ బంద్ చేసినారు అని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సుధాకర్ ఆఫ్సార్ తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ల శేఖర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి



వలిగొండ నవంబర్ 3 భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిని ఆదరించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కొరకై ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల, గ్రామ శాఖ అధ్యక్షులు కల్లూరి రాములు, మాజీ ఎంపీటీసీ గుండు శేఖర్ గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ కడవేరు యాదగిరి, కాసుల పెద్దలు, బూడిద పాపయ్య, మల్లం నరేష్, నాగేల్లి యాదగిరి, బూడిద స్వామి, కూచిమల్ల నాగేష్, బూడిద రాజు, బూడిద నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్




వలిగొండ నవంబర్ 3 అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి స్థానిక ఎస్సై పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండ,

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భద్రత కల్పిస్తుందని, ఓటర్లు శాంతియుతంగా పోలింగ్ లో పాల్గొనాలని భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మోతిరామ్, ఎస్ఐలు నాగరాజు, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి విజ్ఞప్తి రాలేదు

- ఇప్పటి వరకు 137 కేసులు నమోదు
- సీఈవో వికాస్?రాజ్ వెల్లడి
- ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండా
- ప్రచారం చేయాలని వినతి
- మొదలైన నామినేషన్ల ప్రక్రియ




హైదరాబాద్,నవంబర్3(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్? జారీతో నామినేషన్ల దాఖలు ప్రారంభమైందని తెలంగాణ సీఈవో వికాస్?రాజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా ఎలాంటి నియమాలు పాటించాలో వివరించారు. రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండా ఎన్నికల ప్రచారాన్ని చేయాలని సూచించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు 362 కేసులు, 256 ఎఫ్ఐఆర్?లు నమోదు అయినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్?రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటి వరకు 137 కేసులు నమోదైనట్లు తెలిపిన సీఈవో.. అందులో 13 బీఆర్ఎస్, 16 కాంగ్రెస్, 5 బీజేపీ, 3 బీఎస్పీ సంబంధిత కేసులు ఉన్నట్లు చెప్పారు. సీవిజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 2,487 ఫిర్యాదులు వచ్చాయన్న ఆయన.. ప్రగతిభవన్?కు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల విషయమై ఈసీకి నివేదిక పంపినట్లు వివరించారు. శుక్రవారం వచ్చిన నోటిఫికేషన్?తో నామినేషన్లు ప్రారంభం అయ్యాయని, ఆదివారం మినహా మిగతా రోజుల్లో నామినేషన్లు స్వీకరిస్తారని సీఈవో పేర్కొన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్ఠంగా 4 సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చని అయితే డిపాజిట్ మాత్రం ఒక్కదానికే చెల్లించాలని తెలిపారు. అభ్యర్థులు అఫిడవిట్?లో అన్ని కాలమ్స్ తప్పనిసరిగా నింపాలని సీఈవో స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీన 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకు, మిగతా చోట్ల 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ రెండో తేదీ వరకు రాష్ట్రంలో 3 కోట్ల 21 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని.. అక్టోబర్ 31 వరకు వచ్చిన ఓటుహక్కు దరఖాస్తులను 10వ తేదీ వరకు పూర్తి చేస్తామని చెప్పారు. 'నోటిఫికేషన్ జారీతో నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. ఆదివారం మినహా అన్ని రోజుల్లో నామినేషన్ల స్వీకరిస్తాం. ఈనెల 10 తర్వాత ఓటరు స్లిప్పుల పంపిణీ చేపడతాం. ఇప్పటికే 2 వేల పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేస్తున్నాం. ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడతాం. 18 వేల వీల్‌చైర్లు ఏర్పాటు చేస్తాం. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. ఈసారి పట్టణ ప్రాంతాల్లోనూ ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు.

రాష్ట్రంలో కొత్తగా 9.10 లక్షల మంది యువత ఓటు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈనెల 10వ తేదీ తర్వాత ఓటర్ల అనుబంధ జాబితా ప్రకటించి ఆ తర్వాత ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు ముందుగానే పంపిణీ చేస్తామని వికాస్?రాజ్ తెలిపారు. 289 కేంద్రాల్లో ఓటర్లు 1500కు పైగా ఉన్నారని.. ఓటర్ల అనుబంధ జాబితా తర్వాత కొన్ని పోలింగ్ కేంద్రాలు పెరుగుతాయని వివరించారు. మొత్తం 205 చెక్ పోస్టులు ఉన్నాయని.. ఇప్పటి వరకు రూ.453 కోట్లకు పైగా సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు సీఈవో తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదుకు ఆధారాలు ఉంటే జిల్లా కమిటీల ద్వారా త్వరగా విడుదల చేయాలని చెప్పామన్న ఆయన.. వీలైనంత వరకు సామాన్యులకు ఇబ్బందులు లేకుండానే మార్గదర్శకాలు ఉన్నాయని వివరించారు. ప్రలోభాలను కట్టడి చేయాలన్నదే ఈసీ ధ్యేయమని.. రెవెన్యూ ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఆయా విభాగాలు చర్యలు తీసుకుంటున్నాయని ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. రైతుబంధు విషయమై ప్రభుత్వం నుంచి ఎలాంటి విజ్ఞప్తి రాలేదని చెప్పారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడి విషయంలో పోలీసుల నుంచి నివేదిక వచ్చిందని.. అభ్యర్థుల భద్రతపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వికాస్?రాజ్ తెలిపారు. రాష్ట్రానికి 375 కంపెనీల కేంద్ర బలగాలు రానున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికల్లో కీలక ఘట్టం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయదలిచిన అభ్యర్థులు ఈ నెల 10 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. తొలి రోజు అనేక మంది ఇండిపెండెంట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం తెలంగాణలో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. నామినేషన్ల స్వీకరణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలో ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. నవంబర్ 3 నుంచి నవంబర్ 10 వరకు ఆదివారం మినహా అన్ని రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు సమర్పించవచ్చు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన నవంబర్ 13న ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15. మరో వైపు తొలి రోజు చాలా నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఖమ్మం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు ఎటువంటి ఆర్భాటం లేకుండా నామినేషన దాఖలు చేశారు. అటు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పోటీ చేయనున్న కొడంగల్‌లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి వెంటరాగా, రేవంత్ రెడ్డి తరపున సోదరుడు తిరుపతి రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. వికారాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగుతున్న మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ తొలి రోజే నామినేషన్ వేశారు. మంచి రోజు కావడంతో తొలి నామినేషన్ వేశానని, నవంబర్ 9న బీజేపీ ముఖ్యనేతలతో కలిసి మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తానని నిర్మల్ బీజేపీ అభ్యర్థి మహేశ్వరరెడ్డి ప్రకటించారు. చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి రత్నం తరపున ఆయన కుమారుడు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం సమర్పించారు. బెల్లంపల్లి, భూపాలపల్లిలోనూ బీజేపీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తొలిరోజు పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు నామినేషన్ దాఖలయ్యాయి. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొదటి రోజు భారతీయ జనతా పార్టీ తరపున నరేష్ కుమార్ కారపూరి నామినేషన్ దాఖలు చేశారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున తమ్మెర మన్మోహన్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరుపున పెరుమాండ్ల వేదభూషణ్‌లు నామినేషన్ దాఖలు చేశారు.

# తెలంగాణలో సోదాల రాజకీయం

### కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో ఐటీ సోదాలు

### పలువురికి అదాయ పన్ను శాఖ అధికారుల నోటీసలు

హైదరాబాద్,నవంబర్3 ఎన్నికల కాక మీదున్న తెలంగాణలో.. కొత్తగా సోదాల రాజకీయం మొదలయింది. ఇంత వరకూ రోడ్లపై వాహనాల తనిఖీలు జరుగుతుండగా.. ఇప్పుడు కొత్తగా ఆదాయ పన్ను శాఖ అధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఇంతకూ ఐటీ రైడ్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉందా..? సోదాలపై ఈసీ ఏమంటోంది..? ఇదే అంశం రాష్ట్ర వ్యాప్తంగా సెన్సేషనల్‌గా మారింది.

తెలంగాణలో ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. ప్రధాన పార్టీలు నువ్వా నేనా అనే స్థాయిలో బరిలో పోటీ పడుతున్నాయి. ఇదే సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న ఐటీ దాడులు కలకలం రేపుతున్నాయి. కాంగ్రెస్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు పలువురు నేతల ఇళ్లలో సోదాలు జరిగాయి. మహేశ్వరం హస్తం పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డితో పాటు బడంగ్?పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి నివాసాల్లో తనిఖీలు చేశారు ఇన్‌కమ్ టాక్స్ అధికారులు.

దాదాపు 3 కోట్ల రూపాయలను సీజ్ చేశారు. కేఎల్ఆర్ ఇంట్లో రూ. కోటి, లక్ష్మారెడ్డి ఇంట్లో రూ. 2 కోట్లను స్వాధీనం చేసుకున్నారు.

ఎన్నికల కోసమే డబ్బు సమకూర్చినట్టు గుర్తించిన అధికారులు,

ఈ మేరకు పలు కీలక డాక్యుమెంట్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే ఓటమి భయంతోనే తమ పార్టీ నేతలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఐటీ దాడులు చేయిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయాడానికి కుట్రలు చేస్తున్నారని, వీటిని ధీటుగా ఎదుర్కొంటామని చెబుతున్నారు. అయితే బీజేపీ మాత్రం ఐటీ దాడుల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండదని స్పష్టం చేస్తోంది. ఐటీ అధికారులకు ఉన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తారని, అందులో ఎవరి పాత్ర ఉండదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చెబుతున్నారు. ఎన్నికల్లో ప్రలోభాలను అరికట్టడంతో పాటు నిష్పక్షపాతంగా పోలింగ్ జరపాలన్న ఉద్దేశంతో ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోందన్నారు ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్. అందులో ఐటీ దాడులు రెగ్యులర్ ప్రాసెస్ అని వివరించారు

మరోవైపు, ఆదాయ పన్ను శాఖ అధికారుల దాడులను ధీటుగా ఎదుర్కొంటునే ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఇందులో భాగంగానే మిషన్ తెలంగాణ పేరిట పీసీసీ శిక్షణ కార్యక్రమం చేపట్టింది. కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ సీఎం చవాన్‌తో పాటు తెలంగాణ ఇన్‌ఛార్జి మాణిక్ రావు ఠాక్రే పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గాలకు కో-ఆర్డినేటర్లను నియమించిన పీసీసీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించింది. బూత్ స్థాయి ఏజెంట్లు, డివిజన్ స్థాయి నేతలతో నిత్యం టచ్‌లో ఉండాలని సూచించింది.

# 6 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఎంఐఎం

హైదరాబాద్,నవంబర్3 తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థులను ప్రకటించింది. 9 స్థానాల్లో పోటీ చేయనున్న ఎంఐఎం.. 6 అభ్యర్థుల వివరాలను వెల్లడించింది. బహదూర్?పూరా, జూబ్లీహిల్స్?, రాజేంద్రనగర్? నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఇంకా ప్రకటించాల్సి ఉంది. తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ 9 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇవాళ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్? ఓవైసీ పోటీ చేసే అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. చంద్రాయణ గుట్ట నుంచి అక్బరుద్దీన్? ఓవైసీ, నాంపల్లి నుంచి మాజీద్ హుస్సేన్?, చార్మినార్? నుంచి మాజీ మేయర్ జుల్ఫికర్?, యాకత్?పురా నుంచి జాఫర్?



హుస్సేన్ మిరాజ్ పోటీ చేయనున్నారు. మలక్?పేట నుంచి అహ్మద్? బలాల, కార్వాన్? నుంచి కౌసర్? మొయి నుద్దీన్ పోటీ చేస్తారని తెలిపారు. బహదూర్?పూరా, జూబ్లీహిల్స్?, రాజేంద్రనగర్? నియోజకవర్గం నుంచి పోటీ చేయబోయే అభ్యర్థులను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఒకటి రెండు రోజుల్లో ప్రచారం ప్రారంభిస్తామని అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. సిట్టింగ్? ఎమ్మెల్యేలైనా పాషా ఖాద్రీ, ముంతాజ్? హేమంత్? ఖాన్? ఈసారి ఎన్నికల బరిలో నిలబడటం లేదని తెలిపారు. తాము పోటీ చేయబోయే ప్రతి స్థానంలో గెలుస్తామని ఆశా భావం వ్యక్తం చేశారు. 'బీజేపీ, కాంగ్రెస్ నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. తమవి లౌకిక పార్టీలని బీజేపీ, కాంగ్రెస్ నేతలు అబద్ధం చెబుతున్నారు. బాబ్రీ మసీదు విషయంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అందరికీ తెలుసు. బాబ్రీ మసీదు ఘటనలో ఒక్క కాంగ్రెస్ నేతకూ శిక్ష పడలేదు. రాహుల్‌గాంధీ కమలానాథ్.. నాటకాలు ఆడుతున్నారు. భారత్ జోడో పేరుతో రాహుల్‌గాంధీ అబద్ధాలు చెబుతున్నారు.

# వార్డుల అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం

: ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.



ఎమ్మిగనూరు టౌన్, నవంబర్ 03, ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారంతో ఎమ్మిగనూరు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 32వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద రూ 20 లక్షలు, జనరల్ ఫౌండ్ కింద రూ. 25 లక్షలు, మొత్తం 45 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైన్లు నిర్మాణానికి భూమిపూజ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు కౌన్సిలర్లు యు.పద్మ, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెఎస్ రఘు,మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య,వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్, టౌన్ బ్యాంక్ చైర్మన్ కొమ్ము రాజు, కౌన్సిలర్లు శివ, ఇన్ చార్జ్ లు కోటకొండ నరసింహులు, వడ్డే వీరేష్ , బి. ఉలిగప్ప, బి.ఉరుకుందు యు.వీరన్న, కాంట్రాక్టర్ యు.విజయకుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబరు 8 విద్యాసంస్థల బంద్ పోస్టర్ విడుదల




ఎమ్మిగనూరు):నవంబర్ 03,
అనేక పోరాటాలు 32 మంది విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు అయినటువంటి విశాఖకు ఫ్యాక్టరీ మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని, యువజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 8న వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలకు బంద్ కు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో విద్యాసంస్థల బంద్ కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ , ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మోహన్ పిడిఎస్ఓ తాలూకా కార్యదర్శి సురేంద్ర బాబు తదితరులు మాట్లాడుతూ లాభాలు వస్తున్నాడు అంటే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటు కరణ చేసి ఆదానికి అప్పగించే ప్రయత్నంలో కుట్రలో భాగంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం కార్మికులు ప్రజాసంఘాలు చేస్తున్న ఆందోళన నవంబర్ 8 నాటికి 1000 రోజులవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో బందు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అత్యంత వెనకబడినటువంటి రాయలసీమ జిల్లాల్లో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని హామీ ఇచ్చిన నాలుగు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో అమలు కావడం లేదని ఆరోపించారు. కడపలోక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం వల్ల రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ లక్షలాది మందికి పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన హామీల అమలు చేయడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను బిజెపి మోసం చేస్తుందని విమర్శించారు. .ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు రంగస్వామి, అజిత్,ఖాదర్, సమీర్, రమేష్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందించే సర్వీసుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు


### -మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి




ఎమ్మిగనూరు టౌన్,నవంబర్ 03,
ప్రజలకు అందించే సర్వీసుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి పేర్కోన్నారు.శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో కిబులా కాలనీ- 02, గాంధీ నగర్ -01 వార్డు సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వార్డు సచివాలయం నందు పలు రిజిస్టర్లు పరిశీలించారు. వివిధ పథకాలకు సంబంధించిన పోస్టర్లు, లబ్దిదారుల యొక్క లిస్టు లు పరిశీలించారు. ప్రజలకు అందించే సర్వీసుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సచివాలయ ఉద్యోగులకు సూచించారు.అలా కాదని నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సంపాదకీయం

## ముఖాముఖి పోటీ దిశగా తెలంగాణ ఎన్నికలు !



కర్నాటకలో ఓటమి బిజెపిని దక్షిణాదిలో అడుగుపడనీయకుండా చేస్తోంది. బలపడాలన్న ఆకాంక్ష ఉన్నా తప్పటడుగులు బిజెపిని అడుసులోకి తొక్కేలా చేస్తున్నాయి. తెలంగాణ రాజకీయాలతో ఇప్పుడు ఎన్నికలు ముఖాముఖిగా మారాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య పోటీగా మారాయి. బిజెపి ఇక పోటీలో లేదనుకునేలా పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి. కేరళలో ఎలాగూ ఛాన్స్ లేదు. తమిళనాట కూడా బిజెపికి ఓట్లు పడవు. పదేదల్లా కర్నాకట తరవాత ఒక్క తెలంగాణలోనే..అదికూడా చేజేతులా చేజార్చుకున్న ఘనత ఆ పార్టీదే. తనవేళ్లతో తన కళ్లనే పొడుచుకున్న చందాన ఇప్పుడు తెలంగాణలో కమలం కకావికలం అవుతోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీకి అన్నీ ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన తర్వాత మొదలైన కమలనాథుల రాజీనామాలు.. నేటి వరకూ కొనసాగుతూనే ఉన్నాయి. బీజేపీ అభ్యర్థుల జాబితా ప్రకటన వచ్చేసరికి టికెట్లు ఆశించిన, అసంతృ ప్తులు ఒక్కొక్కరుగా కమలం పార్టీకి గుడ్ బై చెప్పేసి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో చేరిపోతున్నారు. కొందరేమో ఇక కమలంతో లాభం లేదనుకుని టాటా చెప్పేస్తున్నారు. మోడీపేరు చెప్పుకుని లబ్దిపొందా లన్న బిజెపికి తెలంగాణలో పప్పులు ఉడకవని తెలిసినా మేకపోతు గాంభీర్యం వదలడం లేదు. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ముఖ్య నేతలు, సీనియర్లు కాషాయ పార్టీకి రాజీనామా చేశారు. మరోవైపు సీనియర్ నేతలు సైతం అదేబాట పడుతున్నారు. టికెట్లు ఆశించిన యువనేతలు అయితే తీవ్ర అసంతృప్తితో ఇక ఎప్పటికీ న్యాయం జరగదని భావించి కమలానికి గుడ్‌బై చెప్పేస్తున్నారు. అసలు పార్టలో పెద్దగా టిక్కెట్లకు డిమాండే లేదు. కానీ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేసినప్పటికీ టికెట్ ఇవ్వక పోగా.. కనీసం ఎందుకివ్వ లేదో.. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందఅనే విషయాన్ని కనీసం పిలిపించి మాట్లాడే పరిస్థితి కూడా బీజేపీ అధిష్టానం చేయడం లేదని సీనియర్ నేతలు రగిలిపోతున్నారు. ఈక్రమంలో కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీకి దక్షిణాదిలో బలపడాలన్న ఆకాంక్ష నెరవేరడం లేదు. ఉన్న కర్ణాటకలో కూడా అధికారం తుడిచిపెట్టుకుపోయింది. నాలుగు దక్షిణాది రాష్టాల్లో బీజేపీ బలం అంతంత మాత్రమే. దీంతో ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో రాజకీయంగా బలం కూడా అంతంతమాత్రంగానే ఉంది. దీనికితోడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అణగదొక్కడానికి బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ లాలూచీ రాజకీయాలు నడుపుతోందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఏపీలో కూడా అధికార, ప్రతిపక్షాలను దెబ్బతీసి పాతుకు పోవాలని చూస్తోంది. వైసీపీ, టీడీపీలను కాదని బీజేపీకి అధికారం అప్పగించడం కాదుకదా..ఒక్కసీటయినా గెలిపిస్తారా అన్నది అనుమానమే. అయితే ఎపి విభజన తీరుపై ఎపికి అనుకూలంగా ప్రధాని మాట్లాడుతున్న తీరు ఏపీలో సానుభూతిని పొందేందుకు చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. ఎపిలో అధికారంలోకి రావాలనే దీర్ఘకాలపు వ్యూహాన్ని అమలు చేస్తున్నా..తెలంగాణతో పోలిస్తే అక్కడ దానికి ఏ మాత్రం పునాది లేకుండా పోయింది. వైసిపికి అంటకాగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. దీంతో బిజెపిని అక్కడా నమ్మే పరిస్థితి లేదు. దీంతో మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలు, అర్బన్ ఓటర్లు, విద్యావంతులతో పాటు, సామాన్య హిందూ ఓటర్లులో బలంగా నిలిచేందుకు ప్రణాళిక రచిస్తోంది. దక్షిణాదిలో ఇప్పటికి బీజేపీ చాలా చిన్నపార్టీగానే గుర్తించాలి. అద్వానీ రథయాత్ర కారణంగా బీజేపీ పూర్తిస్థాయి హిందుత్వ పార్టీగా ఎదిగినా తెలంగాణ, ఎపిల్లో మాత్రం సత్తా చాటలేకపోతోంది. సాంప్రదాయక కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో నిర్మితమైన వైసీసీని దెబ్బతీసి పరోక్షంగా టీడీపీని బలహీనపరచి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో కనుమరుగు చేయగలిగితే దీర్ఘకాలంలో లాభపడొచ్చని బీజేపీ భావిస్తోంది. ఎన్టీఆర్ తనయ పురంధేశ్వరిని రాష్ట్ర బిజెపికి అధ్యక్షురాలుని చేయడంలోనూ మాస్టర్ ప్లాన్ ఉందని అనిపిస్తోంది. టిడిపి దెబ్బతింటే వారంతా ఇటు బిజెపిలో చేరుతారన్న ఆలోచన కావచ్చు. అందుకే పురందేశ్వరి ద్వారా బిజెపి రాజకీయాలు నడిపిస్తోంది. అనూహ్యంగా ఇప్పుడు టిడిపి నేత చంద్రబాబు కేసుల్లో అరెస్ట్ కావడంతో దానిని క్యాష్ చేసుకునే యోచనలో ఉంది. టీడీపీ బలహీనపడితే తమకు లాభిస్తుందన్న యోచనలో ఆ పార్టీ ఉందన్న ఆరోపణలూ ఉననాయి. ఇకపోతే తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమంటూ జాతీయ, రాష్ట్ర నాయకులు కుండబద్దలు కొడుతున్నా, కొద్ది రోజులుగా పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మాత్రం కేడర్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. సీనియర్ నేతల మధ్య ఉన్న విభేదాలు బహిర్గతం అవుతుండడంతో.. ఇది ఎక్కడకు దారితీస్తుందోనని వారిలో బెంగ పట్టుకుంది. పార్టీలో ఉత్సాహంగా వచ్చి చేరిన వారంతా ఒక్కొక్కరే బయటకు జారుకుంటున్నారు. బిఆర్ఎస్‌కు బిజెపి ప్రత్యామ్నాయం కాదన్న విషయాన్ని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఒకరా ఇద్దరా డజనుకుపైగానే పార్టీని వీడారు. బండి సంజయ్ అధ్యక్షుడ య్యాక..పార్టీని గ్రామస్థాయిలోకి తీసుకుని వెళ్లడంతో పాటు..వివిధ పార్టీల్లో ఉన్నవారినంతా బండి లాక్కుని వచ్చారు. బండిని తప్పించగానే వీరుకూడా మెల్లగా జారుకున్నారు. ఇతర పార్టీల నాయకులను ఆకర్షించడం పక్కనబెడితే ఉన్నవారిని బీజేపీ కాపాడుకోలేక పోతోంది. ఎన్నికల వేళ ఆ పార్టీకి షాక్‌లమీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటి వరకూ 88 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. ఈ రెండు జాబితాల్లోనూ పేర్లు లేక కొందరు రాజీనామా చేశారుబిజెపి అచేతనంగా ఉండిపోతోంది. ఎన్నికల్లో నాలుగైదు సీట్లు గెలిచేందు కే బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బలహీన వర్గాలను పార్టీ నాయకత్వం ఆకట్టుకునే ప్రయత్నాలు కూడా పెద్దగా ఆకట్టుకునేలా కనిపించడం లేదు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలి

- కెసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తం కావాలి
- తెలంగాణ గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు
- జనగామ కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాపరెడ్డి వెల్లడి



జనగామ,నవంబర్3: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని, భారీ మెజార్టీతో గెలిపించి కెసిఆర్‌కు, బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు. అభివృద్ధి చేశామని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలు నిలదీయాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల హమీలు విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులు ప్రజలలోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసిగెత్తి ఉన్నారని ఆ పార్టీకి చరమగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లతో బుద్ధి చెప్పాలిని కోరారు. పార్టీ ఆధ్వర్యంలో ఆయన పలు గ్రామాల కార్యాకర్తలతో ప్రచారంపై చర్చించారు. గ్రామాలకు వెళ్లి రాహుల్ సందేశాన్ని వినిపించాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనతో విసుగెత్తి ఉన్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ ఎన్నికల్లో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య పోరు జరగబోతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ప్రకటన నూటికి నూరుపాళ్లు నిజమని అన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ధరణి పేరుతో భూముల్ని లాగేసుకునే కుట్ర జరుగుతోందని, ధరణితో లాభం జరిగింది కేవలం కల్వకుంట్ల కుటుంబానికేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని ఎత్తేయడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ సంస్థలు అన్ని నిర్వీర్యం చేశారని, దోపిడీకి రాజమార్గం ఎంచుకున్నారని అన్నారు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దోపిడీ అయిపోయిందని, ఇప్పుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి దోపిడీకి సిద్దం అయ్యారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకుంటు న్న బిఆర్ఎస్ ను ఓడించి బుద్ది చెప్పాలన్నారు. రైతు భరోసా అనే కార్యక్రమంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తోందని, రూ.15 వేలు ప్రతి ఏడాదికి, కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5 లక్షల రూపాయలు ఇస్తాం. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు కరెంటు కాల్చే కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తాం. చేయూత పథకం కింద పింఛన్లు రూ.4 వేలు చేయబోతున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామన్నారు. ప్రజలకు ఇవన్నీ వివరించి వారి ఓట్లను అడుగుతున్నామని ప్రతాపరెడ్డి అన్నారు. బీజేపీకి ఓటేసినా పరోక్షంగా బీఆర్ఎస్‌కి ఓటేసినట్లేనని అన్నారు.. ఇక్కడ బీఆర్ఎస్ ను పడగొట్టడమే కాకుండా, 2024లో బీజేపీని రానివ్వకుండా అడ్డుకుంటామని అన్నారు. తెలంగాణ కోసం మనమంతా పోరాడితే, సోనియా గాంధీ చారిత్రక నిర్ణయం తీసుకొని రాష్ట్రాన్ని ఇచ్చారరని, చివరకు అది కెసిఆర్ కుటుంబ బందీగా మారిందని అన్నారు.

## ఈ ఎన్నికల్లో కెసిఆర్‌కు గుణపాఠం తప్పదు

- ధరణి అంటేనే ఉలిక్కి పడుతున్న కెసిఆర్
-అక్రమాల కారణంగానే ఈ బెదిరింపులు: షబ్బీర్ అలీ

కామారెడ్డి,నవంబర్3 అధికార మదంతో విర్రవీగుతున్న కేసీఆర్ కు ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమని మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. కాళేశ్వరం సహా, ధరణి అక్రమాలు అన్నింటిని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కక్కిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం కౌలు రైతుని మర్చిపోయిందని, కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు దృష్టిలో పెట్టుకుని గ్యారెంటీ ప్రకటించిందని అన్నారు. కాళేశ్వరం వల్ల బంగారం అయితే అది కేసీఆర్ ఇంటికి చేరిందే తప్ప ప్రజలకు చేరలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి రుణపడి ఉన్నామని అన్నారు. రెండుసార్ల గెలిపిస్తే రైతులకి కేసీఆర్ చేసింది ఏంటని అన్నారు. ధరణి పోర్టల్‌తో కేసీఆర్ భూములు కాజేసింది నిజం కాదా అన్నారు. అందుకే ధరణి అనగానే ఉలిక్కి పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ చేసిన దోపిడీ ప్రజలు గమనిస్తున్నారు. కాళేశ్వరం విషయంలో క్వాలిటీ కంట్రోల్ ఏం అయింది. కాళేశ్వరం భవిష్యత్ ఏంటి...? పక్కన ఊరు ప్రజల గురించి ఆలోచించారా...అని చెప్పాలన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.న ధరణి పోర్టల్ ఎందుకు పనిచేయటం లేదు.. ఈ పోర్టల్ సామాన్యుడికి మేలు జరిగిందా ఆలోచించాలన్నారు. కేజీ టూ పీజీ అన్నారు.. దానిని మరిచారని అన్నారు. కాళేశ్వరం పేరు చెప్పుకొని బీఆర్ఎస్ పార్టీ ఓట్లు దండుకుంటుందని ఆరోపించారు. రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతోందని, దీంతో బిఆర్ఎస్ నేతల్లో వణుకు మొదలయ్యిందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. రాహుల్‌గాంధీ కాళేశ్వరం సందర్శన వెళ్లిన తర్వాత అనేక నిజాలు బయటపడుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం లాగా ఉపయోగపడుతోందని, కమీషన్ల కోసం కాళేశ్వరం అంచనాలను పెంచారని ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు..కాళేశ్వరంపై విమర్శలు చేస్తున్న బీజేపీ ఎలాంటి విచారణ చేయడం లేదంటే ఈ రెండు పార్టీ బంధం కూడా ప్రజలకు అర్థం అయ్యిందని షబ్బీర్ అలీ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వృథా చేసిన సొమ్ము తెలంగాణ ప్రజలపై అప్పుగా మారింది. కాళేశ్వరం డబ్బులు ఎక్కడ పోయాయని కాంగ్రెస్ ప్రశ్నిస్తోందన్నారు.

## కామారెడ్డిలో పౌల్ట్రీ రైతులు 100 నామినేషన్లు!

కామారెడ్డి, నవంబర్ 3 కామా రెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీకి 100 నామినేషన్లు వేస్తామ ని పౌల్ట్రీ రైతులు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో పౌల్ట్రీ రైతుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఆత్మీయ సమ్మేళనంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఓన్ ఫార్మర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రావు, ఇంటిగ్రేటెడ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోపక్క ఇప్పటికే కాయితీ లంబాడీలు 1,016 నామినేషన్లు వేస్తామని ప్రకటించారు.

## 7,11 తేదీల్లో తెలంగాణకు ప్రధాని మోడీ



హైదరాబాద్, నవంబర్ 3: ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈ నెల 7 , 11 తేదీల్లో ప్రధా ని నరేంద్ర మోడీ తెలంగాణకు రానున్నారు. 7న బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో 'బీసీల ఆత్మగౌరవ సదస్సు' జరగనుంది. 11న సికింద్రాబా ద్ పరేడ్ గ్రౌండ్‌లో మాదిగ ఉప కులాల 'విశ్వరూప మహాసభ' జరగనుంది. ఈ రెండు సభలకు చీఫ్ గెస్టుగా మోదీ రానున్నారు. రో రోల వ్యవధిలో ప్రధాని 2 సార్లు హైదరాబాద్ కు రానుండడంతో ఆయన సభ ఏర్పాట్లపై రాష్ట్ర నాయక త్వం దృష్టి పెట్టింది.

## ఎన్నికల వేళ పెళ్లి ముహూర్తాలు

రాజకీయ నాయకులకు కలసరానున్న ప్రచారం

హైదరాబాద్,నవంబర్3 అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఇక వివాహాలు వేదికగా మారనున్నాయి. నామినేషన్లు, పెళ్లిళ్ల సీజన్ ఒకేసారి ప్రా రంభం కానుండటంతో పెళ్లి మండపాల్లో రాజకీయ సందడి నెలకొననుంది. ఎన్నికల షెడ్యూలు వెలువడక ముందునుంచే నాయకులు ఇప్పటికే కార్యక్రమం ఏదైనా తప్పకుండా వెళ్లి వస్తున్నారు. పలకరిస్తున్నారు. ఇళ్లకు, ఫంక్షన్ హాళ్లకు వెళ్తూ పరోక్షంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై, నామినేషన్ల దాఖలు ప్రారంభం కావడంతో పాటు ఇక పెళ్లిళ్ల సీజన్ కూడా ఇంచుమించుగా ప్రారంభం కానుంది. దీంతో వివాహ వేదికలే లక్ష్యంగా ప్రచార దూకుడును మరింతగా పెంచేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ నవంబరు 3 నుంచి ప్రారంభమై 30వ తేదీన జరగనున్న పోలింగ్‌తో ముగుస్తుంది. దీంతో ఈ ఈ 27 రోజుల వ్యవధిని అత్యంత కీలకంగా పరిగణిస్తూ ప్రచారానికి ప్రతీ అవకాశాన్ని వినియోగించుకునేందుకు అభ్యర్థులతో పాటు నాయకులు ప్రయత్నాలు చేస్తుంటారు. అందుకు పెళ్లిళ్ల సీజన్ వారికి కలసి రానుండగా వివాహ కుటుంబాలకు కూడా మరో రూపంలో కలసి రానుంది. నవంబరు 3 నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా వేలాది పెళ్లిళ్లు ఉన్నాయని పురోహితులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల తంతులో అసలైన ప్రచార యుద్ధం నామినేష న్ల ప్రక్రియతో ప్రారంభమవుతుంది. అసెంబ్లీ ఎన్నికల నా మినేషన్ల ప్రక్రియ నవంబరు 3వ తేదీతో ప్రారంభం కానుంది. శ్రావణంలో ఆశించిన మేర ముహూర్తాలు లేవు. ఈనెల 15నుంచి ప్రారంభమైన ఆశ్వయుజ మాసంలో అ డపాదడప వివాహ ముహూర్తాలు ఉండగా, నవంబరు 14నుంచి ప్రారంభం కానున్న కార్తీక మాసంలో వివాహ ముహూర్తాలు అధికంగా ఉన్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే నవంబరు 3వరకు మూడు ముహూర్తాల్లో అధిక సంఖ్యలో వివాహాలు ఉన్నాయి. దీంతో ఈ రోజుల్లో జరిగే పెళ్లి పందిళ్ల వద్ద ఎన్నికల ప్రచార హడావుడి నెలకొననుంది. వివాహ ముహూర్తాలతో పాటు నవంబరు 3 నుంచి 30వ తేదీ వరకు మరిన్ని ప్రముఖ దినాలు కూడా నాయకుల ఎన్నికల ప్రచారానికి ఉపయోగపడనున్నాయి.

## రెండు వేల నోట్లు ఉన్న వారికి ఆర్బీఐ బంపరాఫర్





న్యూఢిల్లీ, నవంబర్ 3: రూ.2వేల నోట్ల మార్పిడిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీ ఐ) ప్రజలకు మరో ఆఫర్‌ను ప్రకటించింది. ఈ నోట్లున్నవారు వాటిని ఇన్సూర్డ్ పోస్టులో సూచించిన ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపితే అక్కడ మార్చి అంతే విలువైన ఇతర కరెన్సీ నోట్లను వారివారి ఖాతాల్లో తామే జమ చేస్తామని కేంద్ర బ్యాంక్ స్పష్టం చేసింది. అలాగే ట్రిపుల్ లాక్ రిసి ఎ÷-టాకిల్ (టీఎల్ఆర్) ఫామ్ సౌకర్యాన్నీ కల్పించింది. ఇన్సూర్డ్ పోస్ట్, టీఎల్ఆర్ ఫామ్‌తో అత్యంత భద్రంగా రూ.2వేల నోట్లను ప్రజలు మార్చుకోవచ్చని ఆర్బీఐ రిజినల్ డైరెక్టర్ రోహిత్ పీ దాస్ తెలి పారు. ఆర్బీఐ రీజినల్ ఆఫీసులకు దూరంగా ఉన్నవారి సహాయార్థమే ఈ అవకాశం కల్పించినట్టు చెప్పారు. దీనివల్ల ప్రయాణ సమయం, ఖర్చులు కలిసొస్తాయన్నది. అంతేగాక క్యూలైన్లలో నిలబడే బాధా తప్పుతుందని అన్నారు. ఈ ఏడాది మే 19న రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహ రిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వీటిని బ్యాంకుల్లో, ఆర్బీఐ కార్యాలయాల్లో మార్చుకునేందుకూ అవకాశం కల్పించింది. తొలుత సెప్టెంబర్ 30దాకా గడువు ఇవ్వగా, ఆ తర్వాత దాన్ని అక్టోబర్ 7 వరకు పొడిగించింది. అక్టోబర్ 8 నుంచి హైదరాబాద్‌సహా ఆర్బీఐకి చెం దిన 19 ఆఫీసుల్లో మాత్రమే ఈ అవకాశాన్ని ఇచ్చింది. ఈ క్రమంలో ఇప్పుడు ఈ పోస్టల్ సౌకర్యా న్ని తెచ్చింది. ఈసారైతే గడువులేమీ లేవు. 2016 నవంబర్‌లో పాత రూ.500, రూ.1,000 నోట్లను మోడీ సర్కారు రద్దు చేసిన నేపథ్యంలో [illegible]రిగా ఈ రూ.2,000 [illegible]ట్లను [illegible]

## గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేరళ సర్కార్ పిటిషన్


న్యూఢిల్లీ, నవంబర్ 3 రాష్ట్ర శాసనసభలో ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలపడం లో రాష్ట్ర గవర్నర్ అరిఫ్ మొహమ్మద్ ఖాన్ విపరీతమైన జాప్యం చేస్తున్నారని కేరళ ప్రభుత్వం ఆ క్షేపించింది. బిల్లులకు త్వరగా అంగీకారం తెలిపేలా గవర్నర్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీంకో ర్టులో పిటిషన్ దాఖ లు చేసింది. ÷-రజల హక్కులను గవర్నర్ అగౌరవపరుస్తున్నారని పేర్కొంది. ప్రస్తుతం 8 బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. వాటిపై ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని తెలియజేసింది. ఇవన్నీ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన బిల్లులే నని ఉద్ఘాటించింది.

## అది ఖైదీలు నడిపే హోటల్

పుణె, నవంబర్ 3 ఖైదీలు ఎక్కడన్నా హోటల్ నడుపుతున్నారా? ఇదే కదా మీ అను మానం. కానీ ఇది నిజం. ఆ టిఫిన్ సెంటర్‌కు వెళ్లిన వారికి ఖైదీలు సాదరంగా స్వాగతం పలుకుతా రు. రుచికరమైన ఆహారాన్ని వండి అతిథి మర్యాదలతో వడ్డిస్తారు. పాత్రలను శుభ్రం చేసేదీ వారే. మహారాష్ట్రలోని పుణె జిల్లా ఎరవాడ జైలులో ఉంటున్న కొందరు ఖైదీలు గత ఆగస్టు లో శృంఖల ఉపహార్ గృహ్ పేరుతో దీన్ని ప్రారంభించారు. శృంఖల అంటే సిరీస్.. ఇంకా ఇలాంటివి పెడతారని దీని భావం. జైలు అధికారి అమితాబ్ గుప్తా చొరవతో ప్రారంభమైన ఈ హోటల్లో మొత్తం 24 మంది ఖైదీలు పనిచేస్తున్నారు. వారి సేవలు, ఆహారం నచ్చి అక్కడికి వచ్చేవారు క్రమంగా పెరిగారు. 'జైల్లో ఉన్న ఖైదీల్లో కొం[illegible]

## కాంగ్రెస్ ప్రలోభ రాజకీయాలు

- కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మబోరు
- ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



సంగారెడ్డి,నవంబర్3 కాంగ్రెస్ నాయకులు కొంత మంది బీఆర్ఎస్ నాయకులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, రానున్నది తమ ప్రభుత్వమే అని మభ్య పెడుతున్నారని,అయినా కార్యకర్తలు, ప్రజలు తమ వెంటనే ఉన్నారని, వారు ఎన్నికుట్రలు చేసినా బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేరని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఓ పక్క గ్రామాలకుగ్రామాలు మద్దతు ప్రకటి స్తున్నాయని అన్నారు. ఇది తట్టుకోలేక ప్రలో భాలతో కాంగ్రెస్ బయలుదేరిందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారం లోనికి వస్తే రైతుబంధును రూ.16వేలకు పెంచ డంతో పాటు రూ. 400కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పాలనలోనే ఆందోల్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందింద న్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవు తున్నాయని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచితవిద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. యాసంగిలో రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు పడకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలం దరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. సీఎం కేసీఆర్ 14 ఏండ్ల పాటు పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం వల్లే ఈరోజు ఇంతటి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.




## ఇన్‌స్టాలో అదిరిపోయే ఏఐ ఫీచర్..అదెలా పనిచేస్తుందంటే?

ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా యూజర్లకు శుభవార్త చెప్పనుంది. అన్ని వేళల్లో పర్సనల్ అసిస్టెంట్‌అందుబాటులో ఉంటే ఎలా ఉంటుందో ఆలోచించండి..ఆ ఊహలను నిజం చేస్తూ ఇన్‌స్టాగ్రాం తన యూజర్లకు పర్సనలైజ్డ్ ఏఐ చాట్‌బాట్‌ను క్రియేట్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలుస్తోంది.ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఏఐ ఫ్రెండ్' అనే చాట్‌బాట్‌పై పనిచేస్తుందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. తద్వారా యూజర్లు ఎవరికి వారే ఏఐ చాట్‌బాట్‌ను ప్రత్యేకంగా తయారు చేసుకునే వెసలు బాటు కలగనుందిటెక్‌క్రంచ్ ప్రకారం ఇన్ స్టా పరిచయం




చేయనున్న ఈ ఫీచర్ సాయంతో యూజర్లు వారి వారి అభిప్రాయాల గురించి చర్చించుకోవచ్చు.

# హ్యుండాయ్ క్రెటా అడ్వెంచర్‌తో పోటీ..

## మార్కెట్లోకి ఫోక్స్ వ్యాగన్ టైగూన్ జీటీ ఎడ్జ్.. ఇవీ డిటైల్స్..!

ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఫోక్స్ వ్యాగన్ భారత్ మార్కెట్లోకి టైగూన్ జీటీ ఎడ్జ్ ట్రయల్ ఎడిషన్ ఆవిష్కరించిందిప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఫోక్స్ వ్యాగన్ భారత్ మార్కెట్లోకి టైగూన్ జీటీ ఎడ్జ్ ట్రయల్ ఎడిషన్ ఆవిష్కరించింది.

ఫోక్స్ వ్యాగన్ టైగూన్ జీటీ ఎడిషన్ ఆధారంగా రూపుదిద్దుకున్న ఈ మిడ్ సైజ్ ఎస్‌యూవీ పరిమిత యూనిట్లు మాత్రమే మార్కెట్లో విడుదల చేస్తున్నట్లు తెలిపింది. 40కి పైగా సేఫ్టీ ఫీచర్లతో వస్తోందీ కారు.

ఫోక్స్ వ్యాగన్ టైగూన్ జీటీ ఎడ్జ్ కారు ధర రూ.16.29 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించింది. ఈ కారు కొనుక్కోవాలని ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో మాత్రమే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఫెస్టివ్ సీజన్ లో డెలివరీ చేస్తారు. టైగూన్ ట్రయల్ ఎడిషన్ కారు త్రీ కలర్ ఆప్షన్లు %--% క్యాండీ వైట్, రీఫ్లెక్స్ సిల్వర్, కార్బన్ స్టీల్ గ్రే రంగుల్లో లభిస్తుంది. మిడ్‌సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో హ్యుండాయ్ క్రెటా అడ్వెంచర్ ఎడిషన్‌తో పోటీ పడుతుందీ ఫోక్స్ వ్యాగన్ టైగూన్ జీటీ ఎడ్జ్.




రెగ్యులర్ మోడల్ టైగూన్‌తో పోలిస్తే టైగూన్ జీటీ ఎడ్జ్ ట్రయల్ ఎడిషన్ కారు పలు మార్పులతో వస్తున్నది. క్రోమో స్ట్రిప్‌తోపాటు ఫ్రంట్‌లో ఆల్ బ్లాక్ గ్రిల్లే, ఫ్రంట్ బంపర్ మీద క్రోమ్ బార్, సిల్వర్ స్కిడ్ ప్లేట్, రేర్ డోర్స్, ఫెండర్స్ మీద బాడీ స్టిక్కర్స్, ఎల్ఈడీ మ్యాట్రిక్స్ హెడ్ ల్యాంప్స్, 16-అంగుళాల అల్లాయ్ వీల్స్, రెడ్ బ్రేక్ కాలిపర్స్, ఫ్రంట్ ఫెండర్‌పై 'ట్రయల్ బ్యాడ్జి' ఉంటాయి.

ఫోక్స్ వ్యాగన్ టైగూన్ జీటీ ఎడ్జ్ కారు 1.5 లీటర్ల టీఎస్ఐ ఈవో టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 150 పీఎస్ విద్యుత్, 250 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్‌తో వస్తోందీ కారు.

స్టెయిన్ లెస్ స్టీల్ పెడల్స్‌తో స్పోర్టీ ఫీల్ కలిగిస్తుందీ కారు. ఇన్ బిల్ట్ ఎల్సీడీ డిస్ ప్లేతోపాటు డ్యుయల్ కెమెరా డాష్ కామ్, 10-అంగుళాల టచ్ స్క్రీన్ సిస్టమ్, 30 షేడ్స్ యాంబియెట్ లైటింగ్, ఆటో క్లైమేట్ కంట్రోల్, వైర్ లెస్ ఫోన్ కనెక్టివిటీ అండ్ చార్జింగ్, ఆటోమేటిక్ హెడ్ ల్యాంప్స్, ఇల్యూమినేటెడ్ స్కఫ్ ప్లేట్స్, పనోరమిక్ సన్ రూఫ్, ఇల్యుమినేటెడ్ గేర్ నాబ్, 8-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్ ప్లే తదితర ఫీచర్లు ఉన్నాయి. మెమొరీ ఫంక్షన్ తోపాటు డ్రైవర్ సైడ్ ఎలక్ట్రిక్ సీట్, ఫోక్స్ వ్యాగన్ కనెక్టెడ్ టెక్నాలజీ, జియో ఫెన్సింట్ ఫీచర్లు కూడా జత చేశారు.

6-ఎయిర్ బ్యాగ్స్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), రివర్స్ కెమెరా, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, డ్రైవర్ అలర్ట్ సిస్టమ్, ఏబీఎస్, ఈఎస్పీ, ఏఎస్ఆర్, హిల్ స్టార్ట్ అసిస్ట్, హిల్ డిస్కెంట్ కంట్రోల్ తదితర 40కి పైగా సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. గ్లోబల్ ఎన్-క్యాప్ క్రాష్ టెస్టింగ్‌లో 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ అందుకున్నదీ కారు.

# మహీంద్ర ఎస్ యూ వీలపై భారీ డిస్కౌంట్స్‌బీ 3.5 లక్షల వరకు..




ఎస్ యూ వీ సెగ్మెంట్ లో మహీంద్ర అండ్ మహీంద్ర సంస్థకు తిరుగు లేదు. అటు స్కార్పియో నుంచి ఇటు బొలెరో వరకు.. అటు ఎక్స్ యూవీ 700 నుంచి ఇటు థార్ వరకు..మహీంద్ర ఎస్ యూవీలు అన్ని సక్సెస్ ఫుల్ మోడల్సే. లేటెస్ట్ గా తమ ఈ ఫ్లాగ్ షిప్ మోడల్స్ అన్నిటిపై మహీంద్ర భారీ డిస్కౌంట్లను ప్రకటించింది. నవంబర్ లో..దీపావళి పండుగ సీజన్ సందర్భంగా మహీంద్రా తన కస్టమర్లకు ఈ ఆఫర్ ప్రకటించింది. ఈ ఆఫర్ ఎక్స్ యూవీ 400, ఎక్స్ యూవీ 300, బొలెరో, బొలెరో నియో, మరాజో.. తదితర వాహనాలకు వర్తిస్తోంది. కస్టమర్లు గరిష్టంగా రూ. 3.5 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చు. నవంబర్ నెలాఖరు వరకు ఈ ఆఫర్ ఉంటుంది. ఎక్స్ యూవీ 700, స్కార్పియో-%చీ%, స్కార్పియో క్లాసిక్, థార్ లకు మాత్రం ఈ ఆఫర్ వర్తించదు.

ఎక్స్ యూవీ 400

మహీంద్రా పోర్ట్‌ఫోలియోలో ఉన్న ఏకైక ఎలక్ట్రిక్ వాహనం %శఖఎ%400. దీనిపై, వేరియంట్ ను బట్టి రూ. 1.5 లక్షల నుంచి రూ. 3.5 లక్షల మధ్య తగ్గింపు వర్తిస్తుంది. %శఖ ఎ%400 టాప్-ఎండ్ వేరియంట్ పై గరిష్టంగా రూ. 3.5 లక్షల తగ్గింపు లభిస్తుంది. మిడ్-ట్రిమ్ వేరియంట్ పై రూ. 3 లక్షల ప్రయోజనాన్ని పొందవచ్చు. ఎంట్రీ-లెవల్ వేరియంట్ పై తక్కువ మొత్తంలో డిస్కౌంట్ లభిస్తుంది.ఇది మహీంద్ర నుంచి వచ్చిన అతి చిన్న ఎస్ యూ వీ. ఈ కార్ పై వేరియంట్ ను బట్టి రూ. 1.2 లక్షల వరకు డిస్కౌంట్ పొందవచ్చు. టాప్-ఎండ్ వేరియంట్ %ఔ%8 పై గరిష్టంగా రూ. 95 వేల తగ్గింపు లభిస్తుంది. %ఔ%6 వేరియంట్‌ను రూ. 80,000 తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చు. ఇందులో రూ. 25,000 విలువైన యాక్సెసరీస్ ఉచితంగా లభిస్తాయి.




## పంట పొలాల్లో పరుగులు.. వివాదాలు చుట్టుముట్టినా..

### ఆటనే నమ్ముకుని! వరల్డ్‌కప్ చరిత్రలో ఇలా..

ఉత్తరప్రదేశ్‌లోని ఓ కుగ్రామం.. సహాస్‌పూర్‌కు చెందిన తౌసీఫ్ అలీ యువకుడిగా ఉన్న సమయంలో ఫాస్ట్‌బౌలర్‌గా గుర్తింపు పొందాడు.. మరి తనకున్న ఐదుగురు పిల్లల్లో 'క్రికెట్' వారసుడు అయ్యేదెవరు?ఒక్కగానొక్క కూతురు సబీనా అంజుమ్‌తో పాటు ముగ్గురు కుమారులకు అంతగా ఆసక్తి లేదు. మిగిలిన ఆ ఒక్కడిపైనే నాన్న నమ్మకం.. 15 ఏళ్ల వయసులో అతడిని మొరదాబాద్‌లోని క్రికెట్ కోచింగ్ సెంటర్‌లో చేర్పించాడు.ఇంటి నుంచి అక్కడికి దాదాపు 30 కిలో మీటర్ల దూరం.. అయినా వెనక్కి తగ్గలేదు.. కొడుకును సైకిల్ మీద కూర్చోబెట్టుకుని మరీ తనే స్వయంగా అక్కడి దాకా తీసుకువెళ్లేవాడు. వచ్చే సంపాదనలో అగ్రభాగం అతడి కోసమే ఖర్చు పెట్టేవాడు..నాన్న నమ్మకం వమ్ము చేయొద్దనే సంకల్పంతో ఆ పిల్లాడు అహర్నిషలు శ్రమించాడు.. కఠిన శ్రమకోర్చాడు.. కొత్త బంతితో మ్యాజిక్ చేయడం మాత్రమే కాదు.. పాత బంతిని ఉపయోగించి రివర్స్ స్వింగ్ రాబట్టే నైపుణ్యాలు పెంపొందించుకున్నాడు.దేశవాళీ క్రికెట్‌లో సొంతరాష్ట్రానికి ఆడే అవకాశం కోసం ఎదురుచూశాడు కానీ.. సెలక్టర్లు అతడి పేరును పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో అతడి కోచ్ బద్రుద్దీన్ సిద్ధిఖీ అతడిని కోల్‌కతాకు పంపించాడు. అక్కడ దేవవ్రత దాస్ యూపీ కుర్రాడి బౌలింగ్ స్కిల్స్‌కు ఫిదా అయ్యాడు.తన క్లబ్‌లో జాయిన్ చేసుకోవడమే గాకుండా.. తనతో పాటే తన ఇంట్లోనే ఉండేలా ఏర్పాట్లు చేశాడు. అంతేకాదు బెంగాల్ సెలక్టర్లతో మాట్లాడి అండర్-22 జట్టుకు ఎంపికయ్యేలా ప్రోత్సాహం అందించాడు.

# అయ్యర్ భారీ సిక్సర్!

## ఆమె రావడం మంచిదే అయింది..

### కానీ! శ్రుతిమించిన ట్రోల్స్




: వన్డే వరల్డ్‌కప్-2023 ఆరంభం నుంచి స్థాయికి తగ్గట్టు రాణించలేకపోయాడు టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్. ప్రపంచకప్ తాజా ఎడిషన్‌లో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో డకౌట్ అయిన ఈ ముంబై ఆటగాడు..

అఫ్గనిస్తాన్‌పై 25(నాటౌట్) పరుగులు చేయగలిగాడు.

ఆ తర్వాత పాకిస్తాన్‌తో అజేయ అర్ధ శతకం(53)తో ఫామ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. కానీ బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో మరోసారి విఫలమై(19) పాత కథ పునరావృతం చేశాడు. అనంతరం న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో 33 పరుగులు చేసిన శ్రేయస్ అయ్యర్.. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో 4 పరుగులకే పెవిలియన్ చేరి మళ్లీ నిరాశ పరిచాడు.

తప్పించాలంటూ డిమాండ్లు

దీంతో నిలకడలేని ఫామ్‌తో సతమవుతున్న అయ్యర్‌పై వేటు వెయ్యాలంటూ విమర్శలు వెల్లువెత్తాయి. ఇలాంటి సమయంలో.. సొంతమైదానం వాంఖడేలో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు ఈ రైట్‌హ్యాండ్ బ్యాటర్.

ఒక్క ఇన్నింగ్స్‌తో దిమ్మతిరిగేలా సమాధానం


పూర్తి ఆత్మవిశ్వాసం కనబరుస్తూ 56 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో 82 పరుగులు సాధించాడు. సెంచరీ దిశగా పయనిస్తున్నాననే జాగ్రత్త పడకుండా నిస్వార్థ ఇన్నింగ్స్‌తో స్కోరు బోర్డును పరుగులు తీయించాడు. శుబ్‌మన్ గిల్ (92), విరాట్ కోహ్లి (88)లు అవుటైన తర్వాత వేగవంతమైన ఆట తీరుతో టీమిండియా 357 పరుగుల భారీ లక్ష్యం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.

భారీ సిక్సర్‌తో రికార్డు

ఈ క్రమంలో విమర్శించిన వారే అయ్యర్‌ను ప్రశంసిస్తూ అద్భుత ఇన్నింగ్స్ అంటూ కొనియాడుతుండటం విశేషం. ఇదిలా ఉంటే.. లంకతో మ్యాచ్ సందర్భంగా ఈ వరల్డ్‌కప్ ఎడిషన్‌లో అతి భారీ సిక్సర్‌ను నమోదు చేశాడు. కసున్ రజిత బౌలింగ్‌లో 106 మీటర్ల సిక్స్‌ను బాది చరిత్ర సృష్టించాడు.

## ప్రపంచకప్ 2023లో శ్రేయాస్ భారీ సిక్సర్..

### కట్‌చేస్తే.. సీటు వదిలి పరిగెత్తిన



2023 ప్రపంచ కప్ టీమ్ ఇండియా మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ పేలవ ఫాంతో ఇబ్బంది పడ్డాడు. గత రెండు మ్యాచ్‌ల్లో తక్కువ స్కోర్లకే పెవిలియన చేరాడు.

కానీ, గురువారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన అయ్యర్ తన పాత ఫామ్‌లో కనిపించాడు. శ్రీలంకపై హాఫ్ సెంచరీ చేసిన శ్రేయాస్ అయ్యర్ ఈ ప్రపంచకప్‌లో అత్యంత పొడవైన సిక్సర్ కూడా కొట్టాడు. శ్రీలంకపై శ్రేయాస్ అయ్యర్ 106 మీటర్ల పొడవైన సిక్సర్ కొట్టాడు. ఈ ప్రపంచకప్‌లో ఇదే అత్యంత పొడవైన సిక్స్.

సీటులోంచి లేచి పరిగెత్తిన చాహల్ భార్య ధన శ్రీ వర్మ..

భారత ఇన్నింగ్స్ 36వ ఓవర్‌లో, అయ్యర్ ఓవర్‌పిచ్ బంతిని లాంగ్ ఆన్ మీదుగా సిక్సర్‌గా మలిచాడు. అయితే ఈ సిక్స్ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భార్య రితికాతో సహా ఇతర ఆటగాళ్ల భార్యలు కూర్చున్న వైపు వెళ్లింది. జట్టుకు దూరమైన భారత లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కూడా తన భార్య ధనశ్రీ వర్మతో కలిసి మ్యాచ్ చూసేందుకు అక్కడే కూర్చున్నాడు. అయ్యర్ సిక్సర్ కొట్టడంతో భయంతో సీటు నుంచి ధన్‌శ్రీ వర్మ లేచి, పక్కకు జరిగింది. రితికా కూడా సీటులోంచి లేచి పరిగెత్తింది. కానీ, బంతి ఆమె కూర్చున్న స్టాండ్ పైన గోడకు తగిలి కింద పడింది.


106 మీటర్ల సిక్స్..

ఇదే ప్రపంచకప్‌లో 101 మీటర్ల పొడవైన సిక్సర్ కొట్టిన అయ్యర్.. పొడవైన సిక్స్ కొట్టిన ఆటగాళ్ల జాబితాలో మొదటి స్థానంలో నిలిచాడు. అయితే ఆ తర్వాత నెదర్లాండ్స్‌పై తుఫాన్ సెంచరీతో చెలరేగిన ఆస్ట్రేలియా జట్టు డేంజరస్ బ్యాట్స్‌మెన్ గ్లెన్ మాక్స్‌వెల్.. 104 మీటర్ల పొడవైన సిక్సర్‌తో ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక మరోసారి లంకపై చెలరేగిన అయ్యర్.. 106 మీటర్ల పొడవైన సిక్సర్ కొట్టి.. మళ్లీ ఈ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న సల్మాన్‌ఖాన్
# టైగర్ 3

టైగర్ ఫ్రాంచైజీలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ సెట్ చేశాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదే జోనర్‌లో ఇప్పుడు టైగర్ 3 రాబోతుంది. మనీశ్ శర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్, ట్రైలర్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీ సెన్సార్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లీన్ యూ/ఏ సర్టిఫికెట్‌ను జారీ చేసినట్లు తెలుస్తుంది. అలాగే సినిమా రన్ టైం విషయానికి వస్తే.. 157 నిమిషాలు (2 గంటల 33 నిమిషాల 38 సెకండ్స్) ఉన్నట్లు టాక్.



# అన్నదమ్ముల బంధంపై గొప్పగా చెప్పిన నాగబాబు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠి వివాహ వేడుక ఇటలీలో ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. మెగా బ్రదర్స్ చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణల ఫొటో ఒకటి నెట్టింట విపరీతంగా చక్కర్లు కొడుతోంది. నాగబాబు ఈ ఫొటోను షేర్ చేస్తూ అన్నదమ్ముల బంధం గురించి ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. “మా మధ్య ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా మా అన్నదమ్ముల బంధం ఎప్పటికీ ప్రత్యేకమైనదే.

ఈ ఫొటో ఓ జ్ఞాపకం మాత్రమే కాదు అంతకు మించింది. మా మధ్య ఉన్న అభిప్రాయాలు, విభేదాల కంటే లోతైన అనుబంధం చాలా ముఖ్యమైనది, బలమైనది. ప్రేమతో కూడిన ఎన్నో మధుర క్షణాలతో ఈ రిలేషన్ ముడిపడి ఉంది. ఇది ఎప్పటికీ విడదీయరానిది. దీనికి నేనెంతో విలువిస్తాను” అంటూ నాగబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే ఈ ఫొటో చూసి మెగా ఫ్యాన్స్ సందడి చేస్తున్నారు.

‘పిక్చర్ పర్‌ఫెక్ట్’ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ నెల ఒకటో తేదిన వరుణ్–లావణ్యల వివాహం జరిగింది. కుటుంబ సభ్యులతోపాటు సినీ పరిశ్రమకు చెందిన కొందరు హీరోలు హాజరయ్యారు. సినీ ఇండస్ట్రీ, రాజకీయ ప్రముఖుల కోసం నవంబర్ 5న హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. మాదాపూర్ ఎన్–కన్వెన్షన్ వేదికగా ఈ కార్యక్రమం జరగనుంది.

## నాలుగు పదుల వయసులో ఉన్నా తరగని అందం


నాలుగు పదుల వయసులో ఉన్నా తరగని అందం త్రిషది. ప్రస్తుతం కోలీవుడ్‌ల మంచి రైజింగ్‌లో ఉన్న నటి ఎవరంటే త్రిష పేరే చెబుతారు. దాదాపు 25 ఏళ్లగా దక్షిణాదిన కథానాయికగా కొనసాగుతుంది. విజయవంతమైన చిత్రాలు తన ఖాతాలో వేసుకుంది. తాజాగా విజయ్‌తో ‘లియో’ (శ్రీవనీ) చిత్రంలో సందడి చేసింది. విడుదలై రెండు వారాలు గడుస్తున్నా.. మంచి వసూళ్లు రాబడుతోంది. తాజాగా చెన్నైలో జరిగిన లియో చిత్ర విజయోత్సవ వేడుకలో త్రిష మాట్లాడారు. దర్శకుడు ఈ కథను రెండున్నర గంటలపాటు నెరేట్ చేసిన తీరు తనను ఆశ్చర్యానికి గుర్తు చేసిందని అన్నారు. త్రిష మాట్లాడుతూ “లోకేశ్ కనకరాజ్ నన్ను కలిసినప్పుడు ఏం చెప్పారో అదే తెరపై ఆవిష్కరించారు.




విజయ్ సరసన నటించడం మరిచిపోలేని అనుభవం. స్కూల్లో ఫ్రెండ్స్ కొన్నేళ్ల తర్వాత కలి?స్త ఎలా ఉంటుందో అలాంటి అనుభూతి నాకు కలిగింది. నా కెరీర్‌లో ఎక్కువ చిత్రాలు చేసింది విజయ్‌తోనే. విజయ్ నెమ్మదితనం, సింప్లిసిటీ ఆయన విజయానికి కారణం. నా స్నేహితులు విజయ్ మళ్లీ ఎప్పుడు సినిమా చేస్తావని కలిసిన ప్రతిసారీ అడుగుతారు. లియోతో అది ఇన్నాళ్లకు జరిగింది. 15 ఏళ్ల తర్వాత కూడా మా కింబినేషన సక్సెస్‌ఫుల్‌గా వర్కవుట్ అయింది. హీరోయిన్స్ కి పతనాలు ఎక్కువగా ఉంటాయి. అయినప్పటికీ అన్నివేళలా సంతోషంగా ఉండాలి. అలా ఉండటం వల్లే నా స్థానాన్ని నిలబెట్టుకుని ఈ స్థాయిలో ఉన్నాను” అని అన్నారు.

## మాస్ కాంబో
# ఓటిటిని ఊపేస్తోంది

డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లోనూ స్ట్రీమింగ్ అవుతున్న స్కంద మాస్ సినిమాల మేకింగ్‌లో మేటి బోయపాటి. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో తెరకెక్కిన మాస్ మసాలా చిత్రం ‘స్కంద’. థియేటర్స్‌లో సందడి చేసిన ఈ చిత్రం ఈ నెల 2 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లోనూ స్ట్రీమింగ్ అవుతోంది. కమర్షియల్ సినిమాకి కావాల్సిన అన్ని అంశాలు, ఒక సినిమా నుంచి సగటు ప్రేక్షకులు ఆశించే అన్ని రసాలు, ఎమోషన్స్ అందిస్తున్న స్కంద’ సినిమా ఫ్యామిలీ ప్యాక్. పొలిటికల్ డ్రామాగా అలరిస్తోంది. అర్థవంతమైన ఎమోషనల్ సీన్సతో ఫ్యామిలీ ఆడియన్సని, యాక్షన చిత్రాలను ఇష్టపడే ప్రేక్షకుల్ని సమంగా మెప్పించింది ‘స్కంద’. రెండు భిన్నమైన పాత్రల్లో ఎంటర్‌టైన చేసిన రామ్ ఈ సినిమాకు ఓ ఆకర్షణ అయితే దర్శకుడు రాసుకున్న పదునైన కథ, కథనం సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాయి. టాలీవుడ్‌లో మోస్ట్



హ్యాపెనింగ్ హీరోయిన్‌గా ఉన్న ఈ చిత్రంలో కథానాయికగా నటించగా సాయి మంజ్రేకర్, ప్రిన్స్, గౌతమి, ఇంద్రజ, రాజా, శ్రీకాంత్, శరత్ లోహితాశ్వ, పృథ్వీరాజ్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. తమన మరోసారి తనదైన శైలి సంగీతంతో అలరించారు. కుటుంబం అందరికీ నచ్చే ఈ సినిమాని ‘డిస్నీ ప్లస్ హాట్ స్టార్’లో మిస్ అవ్వకండి.

## ఆ విషయాన్ని మా అన్నయ్యనే అడగండి కార్తీ

కార్తి హీరోగా నటించిన 25వ చిత్రం ‘జపాన్’. రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్‌ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ కథానాయిక. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తోంది. దీపావళి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా కార్తి విలేకర్లతో మాట్లాడారు. ‘జపాన్’ ట్రూ స్టోరీ కాదు. కానీ వాస్తవ సంఘటనల స్ఫూర్తి కనిపిస్తుంది. దర్శకుడు రిపోర్ట్ నుంచి డైరెక్టర్ అయ్యారు. ఆయన చూసిన అనుభవాలు ఈ చిత్రంలో ఉన్నాయి. ఆయన దర్శకత్వం వహించిన ‘జోకర్’ సినిమాకి నేషనల్ అవార్డ్ వచ్చింది. కొత్త అనుభూతిని కలిగించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా స్క్రిప్ట్ చదువుతున్నప్పుడే ఇదే అవుట్ ఆఫ్ ది బాక్స్ మూవీ అనిపించింది. మాస్, ఫన్ అన్నీ ఎలిమెంట్స్ వున్న యూనివర్సల్ ఎంటర్టైనర్ఇది. ఇందులో ప్రతి సన్నివేశం చాలా కొత్తగా ఒరిజినల్‌గా వుంటుంది. సినిమా చూస్తే ఈ టైటిల్ ఎందుకు పెట్టామో తెలుస్తుంది. ఈ చిత్రలో మంచి సెటైర్ వుంది. డార్క్ కామెడీ బాగా పండింది. ఊపిరి సినిమాకి తమిళ వెర్షన్ డైలాగులు రాసింది ఆయనే. అప్పుడే ఆయన హ్యూమర్ చూసి షాక్ అయ్యాను. ఇందులో ఆ హ్యూమర్ ప్రేక్షకులకు సర్ ప్రైజ్ ఇస్తుంది. చాలా రోజుల తర్వాత మాస్‌తోపాటు హ్యూమర్ సెటైర్ వున్న డిఫరెంట్ రోల్ చేశా. నేటి సమాజాన్ని రిఫ్లెక్ట్ చేసే కథ ఇది. యూనివర్సల్ ఆడియన్స్‌కి ప్రజెంట్ చేయడానికే చాలా ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో పని చేశాం. ఎస్ రవివర్మన్ అద్భుతమైన విజువల్ ట్రీట్మెంట్ ఇచ్చారు. అలాగే జీవీ ప్రకాష్ మ్యూజిక్‌తో మరో స్థాయికి తీసుకెళ్లారు. జపాన్ చాలా బలమైన కథ. దీనికి సీక్వెల్, ప్రీక్వెల్ ఎదో ఒకటివుండాలని క్లైమాక్స్‌కి ముందే దర్శకుడితో చెప్పాను. జపాన్ పాత్రను మళ్లీ చేయాలని ఉంది. ‘సూదుకవ్వం’ చిత్ర దర్శకుడితో ఓ సినిమా చేస్తున్నాను. అలాగే 96 దర్శకుడు ప్రేమ్ కుమార్ తో ఓ సినిమా చేస్తున్నాను. ఈ రెండు దేనికవే ప్రత్యేకం. అలాగే ఖైదీ 2, సర్దార్ 2 కూడా వున్నాయి. ప్రస్తుతం ఖైదీ 2 చిత్రం కోసం ఎదురుచూస్తున్నా. చర్చలు జరుగుతున్నాయి. రోలెక్స్ గురించి ప్రేక్షకుల్లో చాలా అంచనాలున్నాయి. దీని గురించి అన్నయ్య (సూర్య), దర్శకుడు లోకేష్ కనకరాజ్‌ని అడగాలి( నవ్వుతూ).

